## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:73 | volume: 1, Issue:73 | శనివారం 11 అక్టోబర్ 2025 పేజీలు : 9 వెల : 3.00


## మోదీతో మాట్లాడటానికి నెతన్యాహు భద్రతా సమావేశం నిలిపివేత

- గాజా యుద్ధ సమయంలో భారత్ తటస్థ దౌత్య సంకేతాలు..
- మానవతా సహాయం, బంధీల విషయంలో చర్చలు జరిగిన సూచనలు..
- భారత దౌత్య బలం పై అంతర్జాతీయ రాజకీయ వర్గాల దృష్టి..



మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న యుద్ధ ఉధృతిని దృష్టిలో ఉంచుకుని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అత్యవసరంగా నిర్వహిస్తున్న భద్రతా సమీక్ష సమావేశాన్ని మధ్యలోనే నిలిపివేసి భారత ప్రధాని నరేంద్ర మోదీతో నేరుగా ఫోన్‌లో మాట్లాడటం అంతర్జాతీయ వేదికపై గమనించదగిన పరిణామంగా మారింది. గాజా ప్రాంతంలో హమాస్ దాడులు, ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం చేపడుతున్న వైమానిక హెచ్చరిక చర్యలు వరుసగా కొనసాగుతున్న సమయంలో జరిగిన ఈ సంభాషణకు ప్రాధాన్యం పెరిగింది. ప్రపంచం మొత్తం ఉద్రిక్తతను ఆపడానికి దౌత్యరంగ ప్రయత్నాలు ప్రారంభించినప్పటికీ యుద్ధ వాతావరణం మార్పు చెందకపోవడంతో భారత్ స్పందనను తెలుసుకోవాలనే ఉద్దేశంతో నెతన్యాహు మోదీని సంప్రదించినట్లు సమాచారం. ఇంతకుముందే మోదీ హింస ఏ రూపంలోనైనా ఆగాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సాధారణ ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడకూడదని, మానవతా దృష్టిలో పరిష్కారం కావాలని భారత్ ప్రకటించిన తటస్థ వైఖరి ఇప్పుడు అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకుల దృష్టిని ఆకర్షిస్తోంది. భారతదేశం యుద్ధాన్ని మౌనంగా గమనించడమే కాక, అవసరమైతే శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం చేసే సామర్థ్యం ఉన్న దేశంగా భావించబడుతున్న నేపథ్యంలో నెతన్యాహు మోదీతో నేరుగా సంప్రదించడం భారత దౌత్య బలం ఎటువంటి స్థాయికి చేరుకుందనే ప్రశ్నను ప్రపంచానికి ముందుంచింది. ఫోన్ సంభాషణలో మానవతా సహాయం, బంధీల విడుదల, గాజాలో చిక్కుకుపోయిన పౌరుల రక్షణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చాయని ఇజ్రాయెల్ మీడియా వెల్లడించింది. యుద్ధం కఠిన మలుపు తీసుకుంటుండగా భారత్ స్పందనను సానుకూలంగా చూడాలని ఇజ్రాయెల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్ పరిస్థితిని సమతుల్యతతో చూడాలనే తన విధానాన్ని కొనసాగిస్తూనే, దౌత్యరంగ సంకేతాల ద్వారా శాంతి యత్నాలకు దారితీసే సందేశాలను ఇస్తోంది. ఇలాంటి సమయంలో నెతన్యాహు అత్యవసర భద్రతా సమావేశాన్ని బ్రేక్ చేసి మోదీతో మాట్లాడటం కేవలం సౌజన్యం కాదని, యుద్ధ వాతావరణంలో భారత్ మాటకున్న అంతర్జాతీయ ప్రాధాన్యానికి ఇది నిదర్శనమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## తగ్గేదేలే..హైదరాబాద్ రియల్ ఎస్టేట్ దూసుకెళ్తోంది



హైదరాబాద్ నగరంలో ఆస్తి మార్కెట్ మరింత వేగం పుంజుకుంది. సాధారణంగా కొనుగోళ్లు మందగించే పితృపక్షాల కాలంలో కూడా నగరవాసుల నుంచి భారీగా స్పందన రావడం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉత్సాహపరుస్తోంది. సెప్టెంబర్ నెలలో జరిగిన గృహ రిజిస్ట్రేషన్ల మొత్తం విలువ రూ.4,804 కోట్లకు చేరుకోవడం ఈ జోరు ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి చాలుతుంది. నైట్ ఫ్రాంక్ ఇండియా తాజా నివేదిక ప్రకారం, ఇది గతేడాదితో పోలిస్తే 70 శాతం అధికం.సాధారణ మధ్యతరగతి కొనుగోళ్లు కంటే విలాసవంతమైన గృహాల కొనుగోళ్లపైనే నగరవాసుల దృష్టి కేంద్రీకృతం అవుతోంది. కోటి రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు 151 శాతం పెరగడం ఇదే ధోరణిని స్పష్టం చేస్తోంది. మొత్తం లావాదేవీలలో ఈ ప్రీమియం సెగ్మెంట్ వాటా 53 శాతానికి చేరడం మార్కెట్ గమనాన్ని పూర్తిగా మార్చేస్తోంది. రిజిస్ట్రేషన్ల సంఖ్యలోనూ గణనీయమైన పెరుగుదల నమోదైంది. మొత్తం నివాస గృహాల రిజిస్ట్రేషన్లు 35 శాతం పెరిగినట్లు నివేదిక చెబుతోంది.నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్ శిశిర్ బైజల్ ఈ వివరాలపై స్పందిస్తూ, "హైదరాబాద్ మార్కెట్ తన బలం నిరూపించుకుంటోంది. సీజనల్ ప్రెషర్లకు లొంగకుండా మార్కెట్ వేగం నిలకడగా కొనసాగుతోంది. పెద్ద ఇళ్లు, వ్యక్తిగత స్థలాలకు డిమాండ్ పెరగడం జీవనశైలి మార్పులకు నిదర్శనం" అని పేర్కొన్నారు.భౌగోళికంగా చూస్తే రిజిస్ట్రేషన్లలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు ముందంజలో ఉన్నాయి. రంగారెడ్డిలో 45 శాతం, మేడ్చల్–మల్కాజిగిరిలో 40 శాతం, హైదరాబాద్ నగర పరిధిలో 14 శాతం రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. ఐటి ఉద్యోగుల స్థిరపడే ఆసక్తి, మెట్రో కనెక్టివిటీ, రింగ్ రోడ్ ప్రభావం, కొత్త వాణిజ్య కేంద్రాల అభివృద్ధి%ఖశ్రీశ్రీ% కలిసి ఈ ప్రాంతాల్లో ఆస్తుల కొనుగోళ్లకు ఊపునిచ్చాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఇప్పుడు కేవలం గృహావసరం కోసం మాత్రమే కాక, భద్రమైన పెట్టుబడి అవకాశంగా మారుతోంది. పెట్టుబడి దారులు, ఎన్‌ఆర్‌ఐలు, హైఎండ్ ప్రొఫెషనల్స్%ఖశ్రీశ్రీ% ఒకే దిశగా చూస్తున్నారు. నగర అభివృద్ధి వేగం, ప్రభుత్వ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు, కొత్త అవకాశాలుఇవి అన్నీ కలిసి హైదరాబాద్‌ను దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ కేంద్రంగా నిలబెడుతున్నాయి.

## జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లే



హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి కార్యకలాపాలకు కొత్త ఊపిరి పోసేలా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తెలంగాణ జాగృతిలో చేరడం అంటే బతుకమ్మ ఆడినట్లే కానీ చేతుల్లో పూలు కాకుండా పిడికిలెత్తిన పోరాట స్ఫూర్తి ఉండాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో పలు జిల్లాల నుంచి వచ్చిన కార్యకర్తలకు కవిత కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు.బీసీ బిల్లు తేవాలని, అందుకోసం జాగృతి తరఫున ప్రజా పోరాటాలు ప్రారంభిస్తామని తెలిపారు. జాగృతి అంటేనే పోరాట జెండా, జాగృతి అంటేనే విప్లవ ధ్వజం అని కవిత వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ సంస్థ శాంతియుతమైనా కానీ గట్టిగానే పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వంపై ప్రశ్నించడమే నిజమైన తెలంగాణ ఆత్మ అని చెప్పారు. "జాగృతిలో చేరడమంటే కేవలం సభ్యత్వం కాదు, హక్కుల కోసం గట్టిగా నిలబడే ధైర్యం" అని నేతలను ఉత్సాహపరిచారు. పథకాలను నిలిపేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించండి, మాట తప్పిందంటే గట్టిగా అడగండి అంటూ పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాజకీయాల్లో ఉద్రిక్తత




తెలంగాణలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. అధికార పక్షం తన పరిపాలనా పట్టును బలంగా నిలబెట్టుకోవాలని ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్షం మాత్రం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతూ, అధికార వ్యతిరేక గాలిని ఎగరేయడానికి సిద్ధమౌతోంది. ముఖ్యంగా ఎన్నికల అంచనా వేళ, ప్రతి నిర్ణయం, ప్రతి ప్రకటన ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల దృష్టితోనే విశ్లేషించబడుతోంది. చిన్న చిన్న పరిపాలనా తప్పిదాల్నీ ప్రతిపక్షం పెద్ద రాజకీయ ఆయుధాలుగా మలుస్తోంది.గామస్థాయి నుండి శాసనసభ వరకు ఒక రాజకీయ ఉద్రిక్తత కనిపిస్తుంది. రైతుల సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యాయా అనే ప్రశ్న మళ్లీ మళ్లీ మిన్నంటుతోంది. నిరుద్యోగ భృతి ఆలస్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం, ధాన్యం కొనుగోలులో ఏర్పడిన ఆటంకాలు ఇవన్నీ ప్రతిపక్ష వాగ్దాటికి బలం చేకూరుస్తున్న అంశాలుగా మారాయి. అధికార పార్టీ మాత్రం "అభివృద్ధి పథకాల జాబితా ఎంత ఉందో చూడండి" అంటూ తన ప్రచార రంగాన్ని విస్తరించింది. కాని ప్రక్షాళన చేసిన గణాంకాలు, నేలమీద ఉన్న వాస్తవ పరిస్థితులు సమానంగా లేవని విశ్లేషకుల అభిప్రాయం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా రాజకీయ వేదికపై ప్రధాన చర్చగా మారింది. కేంద్రంతో ఆర్థిక సంబంధాలు, నిధుల విడుదల, అప్పుల పరిమితి అనే అంశాలు, ఇప్పుడు రాజకీయాల కంటే పెద్ద అంశాల్లా కనిపిస్తున్నాయి. శాసనసభలో జరుగుతున్న వాదోపవాదాల కన్నా, బయట ప్రజా వేదికలపై మాట్లాడే మాటలే ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. సోషల్ మీడియా ప్రచారం కూడా ఇదే దిశలో యుద్ధం లా సాగుతోంది.ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రతిపక్షం ఘాటుగా విమర్శలు చేస్తూ, ప్రజల్లో ఆగ్రహం మేల్కొలిపే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఎన్నికల షెడ్యూల్, ఆర్థిక క్షీణత మరియు పరిపాలనా వ్యవస్థలో ఉన్న గందరగోళం రాజకీయ చర్చకు కేంద్ర బిందువుగా మారాయి. ప్రజల దృష్టి ఇప్పుడు శాసనసభ వెలుపలి మాటల కన్నా, ప్రభుత్వ పనితీరు పైనే ఉండటం గమనార్హం. మరోవైపు, అధికార పార్టీ తన అభివృద్ధి కార్యక్రమాలను పత్రికా గోడల మీద, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రజల నమ్మకం నిలబెట్టుకునే వ్యూహాన్ని అవలంబిస్తోంది. అయితే నేలస్థాయిలో పరిస్థితి వేరు అని విమర్శకులు అంటున్నారు. ధాన్యం కొనుగోలు, నిరుద్యోగ భృతి, బీసీ జనగణన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ప్రతి అంశం ఇప్పుడు రాజకీయ వేదికపై రగులుతోంది. ఎన్నికల ముందు ఇది ఒక రాజకీయ తుపాను ప్రారంభమని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.

## దగ్గు మందు మరణాల వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది



**- ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై ప్రశ్నలు..**

మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో దగ్గు సిరప్ కారణంగా చిన్నారులు మృతి చెందారని ఆరోపిస్తూ సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు విచారించేందుకు నిరాకరించింది. ప్రముఖ న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసును ప్రారంభంగా పరిశీలించిన ధర్మాసనం నోటీసులు జారీ చేయాలని భావించినప్పటికీ, అనంతర విచారణలో ఈ మేరకు ముందుకు వెళ్లకూడదని నిర్ణయించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను తోసిపుచ్చింది. న్యూస్ పేపర్లలో వచ్చిన ఆధారాలతోనే కోర్టు ఆశ్రయించడం సరికాదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యాఖ్యానించారు. ఆయన ఏ ప్రత్యేక రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం లేదని తెలిపినా, తమిళనాడు, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే ఈ అంశంపై కఠిన చర్యలు తీసుకున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. డ్రగ్స్ చట్టాలను అమలు చేయడానికి రాష్ట్రాల్లో ప్రత్యేక వ్యవస్థలు ఉన్నాయని, వాటిని పక్కన పెట్టి నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు.పిటిషన్ దాఖలు చేసిన విశాల్ తివారీ ఇప్పటి వరకు ఎన్ని ప్రజాప్రయోజన వ్యాజ్యాలు చేసినట్లు ధర్మాసనం ప్రశ్నించగా, 8 నుంచి 10 మేర దాఖలు చేసినట్లు ఆయన సమాధానం ఇచ్చారు. దీనిపై ఆలోచనీయ వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం ఈసారి దర్యాప్తు ఆదేశాలు ఇవ్వకుండా పిటిషన్‌ను తోసిపుచ్చింది. నాసిరకం మందులు మార్కెట్‌లోకి రాకుండా ముందు నుంచే నాణ్యతా తనిఖీ వ్యవస్థలను బలపరచాలని, టాక్సికాలజీ పరీక్షలు తప్పనిసరి చేయాలని తన వ్యాజ్యంలో పిటిషనర్ విజ్ఞప్తి చేసినా, కోర్టు రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు సరిపోతాయని భావించింది.

## రాష్ట్ర డీజీపీ ఎదుట ముగ్గురు కీలక
## మావోయిస్టుల లొంగుబాటు



తెలంగాణ రాష్ట్రంలో మావోయిస్టు ఉద్యమానికి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ముగ్గురు సీనియర్ మావోయిస్టు నాయకులు లొంగిపోవడం చర్చనీయాంశమైంది. కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని పేరుతో పనిచేసిన ఈ ముగ్గురు, సైద్ధాంతిక విభేదాలు, కుటుంబ జీవితంపై ఆకాంక్ష, పోలీసుల పునరావాస పిలుపు నేపథ్యంలో ప్రధాన స్రవంతిలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. డీజీపీ వివరాల ప్రకారం, కుంకటి వెంకటయ్య 1990 ప్రాంతంలో పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరి మూడు దశాబ్దాల పైగా కీలక బాధ్యతలు నిర్వహించాడు. రైతు, కూలీ ఉద్యమాల ద్వారా ప్రభావితమై మావోయిస్టు మార్గాన్ని ఎంచుకున్న అతడు ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన పునరావాస అవకాశాలను స్వీకరించాలని నిర్ణయించుకున్నాడు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు చిన్న వయస్సులోనే విప్లవ గీతాల ప్రభావంతో మావోయిస్టు దళాల్లో చేరాడు. 1993లో నర్సంపేట దళంలో పనిచేసి అనంతరం అనేక హోదాల్లో కొనసాగాడు. అతని భార్య గంగ కూడా అదే దారిలో చేరి ఆయుధ మార్గంలో కాలం గడిపింది. వారు ఇద్దరూ కలసి కుటుంబ జీవితం కోసం లొంగిపోయారు. ఇటీవలి కాలంలో మొత్తం 403 మంది మావోయిస్టులు లొంగివచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. ప్రభుత్వం అందించే పునరావాస సౌకర్యాలు, సామాజిక భద్రత హామీలు, కొత్త జీవితానికి మార్గం చూపుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిని సిద్ధం ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్ అక్టోబర్ 10 (మన వార్త):** వైద్య చికిత్సల కొరకు అవసరమైన ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి బాధిత కుటుంబానికి ఎల్ఓసి ని అందించారు. జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం న్యాల్కల్ మండలం చాల్కి గ్రామానికి చెందిన మొహమ్మద్ గౌసియా బేగం అనారోగ్య సమస్యలతో నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. వైద్య చికిత్సల కొరకు (2,50,000/-) రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ఓసి ని రాష్ట్ర సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ను కలిసి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసి ని సిద్ధం ఉజ్వల్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో యండి మహబూబ్, సిడిసి ఛైర్మన్ ముబీన్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పి నర్సింహారెడ్డి, సత్వార్ సొసైటీ ఛైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి రాములు, నాయకులు నాగిరెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, వెంకట్ రెడ్డి, అశ్విన్ పాటిల్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సహజ వాగులకు విముక్తి కల్పించి ప్రజా సమస్యల్ని తొలగించండి



**-పి రాములునేత జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు...**

**జహీరాబాద్, అక్టోబర్ 10 (మన వార్త):** సహజ వాగులను కబ్జాదారుల నుండి విముక్తి కల్పించి ప్రజల సమస్యలు తొలగించాలని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పి రాములు నేత డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం లోని రైల్వే అండర్ బ్రిడ్జి కింద మురికి నీరు నిలబడడానికి ప్రధానమైన కారణం, క్రితం ఉన్నటువంటి వాగు పూర్తిగా కబ్జాకు గురి కావడమే అని రాములు నేత అధికారుల కు సూచించారు. రైల్వే అండర్ బ్రిడ్జ్ నుండి వర్షపు నీరు, మురికి నీరు ఎటు కదులలేక పోవడంతో, నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని రాములు నేత జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ ను కోరారు. స్పందించిన కమిషనర్ సుభాష్ రావు దేశ్ ముఖ్ అధికారులకు ఆదేశిస్తూ, జహీరాబాద్ ఇరిగేషన్ శాఖ ఏఈ కి, జహీరాబాద్ ఇంజనీర్లకు ఆదేశాలు ఇచ్చారు. పి రాములు నేత సూచనల మేరకు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను గమనించి, అండర్ బ్రిడ్జ్ కు పక్కన ఉన్న వాగు పూర్తిగా కబ్జాకు గురై చిన్న నాళా లాగా మారిన విషయాన్ని గమనించారు. తదుపరి చర్యల కొరకు రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి వాగు సహజంగా ఎంత వెడల్పు ఉన్నదని తెలుసుకొని కబ్జాదారుల చెర నుండి వాగును కాపాడి, వర్షపు నీరు, మురికి నీరు నిలవకుండా సాఫీగా ముందుకు వెళ్లేటట్టు చూసి అండర్ బ్రిడ్జి నీటిని త్వరలో తొలగింప జేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ ఇరిగేషన్, అధికారులు, నాయకులు పి రాములు నేత, సుధీర్ బండారి, సిపిఐ నాయకులు నర్సింలు, ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.

## సుజాత నగర్ వేపలగడ్డ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 10 (మనవార్త అక్టోబర్రప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాత నగర్ మండలంలోని వేపలగడ్డ అంగన్వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి సి.డి.పి.ఓ తోట పద్మశ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ ఽ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం ఎలా తయారు చేసుకోవాలో, చక్కెర మరియు నూనె లేకుండా ఆహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలు, ఆకుకూరలు మరియు మునగాకు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకురాలు వెంకటరమణ, ఆరోగ్య కార్యకర్త స్వరూపరాణి, పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు కళావతి, మాధవి, హేమలత, కళావతి, వీరమ్మ, సరస్వతి, పద్మ, ఆయ్యమ్మ జయతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (మన వార్త ప్రతినిధి) అక్టోబర్10** శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్ మరియు ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు రిజర్వేషన్ మా హక్కు బీసీ సంఘం ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 10 (మనవార్త):**

ఈరోజు పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట బీసీ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఏ.ఎన్. ప్రసాద్ ఆధ్వర్యంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు నిలిపిన కోర్టు నిర్ణయాన్ని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీ లకు రిజర్వేషన్ అనేది రాజ్యాంగబద్ధమైన హక్కు అని, రిజర్వేషన్ ను తప్పక అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ లు అమలు అయ్యేంత వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ధర్నాలో జిల్లా ఉపాధ్యక్షులు మాదా శ్రీరాములు గౌడ్, మల్లెల రాంనాథం, జాతీయ సలహాదారుడు ఎస్. సాంబయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు పూల రవీందర్, బీసీ సంఘం కార్యదర్శి బిక్షపతి, బీసీ చారి తదితరులు పాల్గొన్నారు. అందరూ ఏకకంఠంతో జై బీసీ జై జై బీసీ నినాదాలు గర్జించారు.

## బీసీ రిజర్వేషన్ కోసం ధర్నా పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఆందోళన



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, మన వార్తా ప్రతినిధి, అక్టోబర్ 10:** జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ఎ.ఎన్. ప్రసాద్ ఆధ్వర్యంలో బీసీలకు 42 రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహం ఎదుట పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదా శ్రీరాములు గౌడ్, మల్లెల రాంనాధం, జాతీయ సలహాదారుడు ఎస్. సాంబయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూల రవీందర్, బీసీ సంఘం కార్యదర్శి బిక్షపతి, బీసీ చారి తదితరులు పాల్గొన్నారు. కోర్టు రిజర్వేషన్‌లను నిలిపివేసినప్పటికీ, 56 ఉన్న బీసీలకు రిజర్వేషన్ మా హక్కు అని స్పష్టంగా పేర్కొంటూ నాయకులు తీవ్రంగా స్పందించారు. "రిజర్వేషన్లు అమలు అయ్యేంత వరకు మా పోరాటం ఆగదు" అని వారు హెచ్చరించారు. జై బీసీ జై జై బీసీ!

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకునికి ఆర్థిక సాయం అందజేసిన గజవాడ...



**రామాయంపేట అక్టోబర్ 10 ( మన వార్త ప్రతినిధి )** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి సిద్ధిరాములు తీవ్ర అనారోగ్యం బాధపడుతున్న విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుపోయారు, రామాయంపేట మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు కోమటిపల్లి గ్రామానికి చెందిన సిద్ధిరాములు అనారోగ్యానికి గురై బాధపడుతున్న విషయాన్ని నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకుపోయారు స్పందించిన ఆయన బాధిత కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు, ఇది డబ్బులను మాజీ కౌన్సిలర్ నాగరాజు, టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి చేతుల మీద అందజేశారు, సిద్ధిరాములకు భార్య సాయమ్మ తో పాటు కుమార్తెలు వసంతి, అఖిల, ఐశ్వర్యా,లు ఉన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్ధిరాములు క్యాన్సర్ వ్యాధితో అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడని, మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు 50 వేల రూపాయల నగదును తాను అందజేసినట్లు గజవాడ నాగరాజు తెలిపారు, గత ఎనిమిది నెలల నుండి ఆయన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని ఆసుపత్రిలో సైతం వైద్యం కోసం హనుమంతరావు సహాయ సహకారాలు అందించారని ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాతాలు మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సరాఫ్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, ఎనిశెట్టి అశోక్, సుందర్ సింగ్, దేమే యాదగిరి, అల్లాడి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## సాయి ప్రసాద్ కు వీల్ ఛైర్ అందచేసిన సానిక్ష ఫౌండేషన్...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 10 ( మన వార్త ప్రతినిధి)** అసలే కడు నిరుపేద పేద కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి, చిన్న శంకరంపేట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన వడ్ల కృష్ణ బాలమని ల కుమారుడు సాయి ప్రసాద్ చిన్న శంకరంపేట మండలం గవలపల్లి సమీపంలో గత ఐదు సంవత్సరాల క్రితం కాలేశ్వరం కాలువ పనులు చేస్తుండగా ఎలాంటి ప్రమాద సూచికలు లేకపోవడంతో గమనించని సాయి ప్రసాద్ తన ద్విచక్ర వాహనంతో గుంతలో పడిపోయాడు దీంతో ఆయన వెన్నుపూస పూర్తిగా దెబ్బతిన్నది కడు నిరుపేద కుటుంబమైన సాయి ప్రసాద్ తండ్రి వడ్ల కృష్ణ తన కులవృత్తితోపాటు కూలి పనులు చేసుకుంటూ కుమారుడి వైద్యం కుటుంబ పోషణ చాలా ఇబ్బందిగా మారింది, కుమారుడి వైద్యం కోసం ఉన్న కొంత భూమిని కూడా అమ్మేసి వైద్యం చేయించారు, అయినప్పటికీ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించిన ఇంకా కాలు చచ్చుబడి జీవచ్ఛవంలా ఉన్నాడు, కొడుకు వైద్యం కుటుంబ పోషణ భారంగా మారడంతో ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నాడు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం మందుల కోసం దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరుకుంటున్నారు, విషయం తెలుసుకున్న సానిక్షా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ శివ సాయి ప్రసాద్కు వీల్ చైర్ కావాలని కోరడంతో వెంటనే స్పందించిన ఎన్ ఎఫ్ డబ్ల్యూ ఎన్ జి ఓ వెంకట మురళి, మరియు రోటరీ క్లబ్ ఆఫ్ కాచిగూడ స్పందించి వీల్ చైర్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు వీరి సహకారంతో బాధితుడు సాయి ప్రసాద్కు సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ను అందజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ శివ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన సాయి ప్రసాద్ కు దాతలు సహకరించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సానిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తుంటామని ఆయన తెలిపారు సాయి ప్రసాద్ వైద్య ఖర్చులకోసం దాతలు సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సానిక్షా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ శివ, గాంధీ ఆస్పత్రి వైద్య విద్యార్థులు రాందాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు,

## దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సిసి యశోద...



**చిన్న శంకరంపేట అక్టోబర్ 10 ( మన వార్త ప్రతినిధి )**

రైతులు దళారీ వ్యాపారులను నమ్మి మోసపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తాము పండించిన ధాన్యాన్ని విక్రయించాలని ఐకెపి సీసీ యశోద తెలిపారు, చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి, తో పాటు వివిధ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిసి యశోద ప్రారంభించారు, ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, సీసీ యశోద లో మాట్లాడుతూ రైతులు దళారి వ్యాపారం నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని తెలిపారు దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో రైతులు పట్టా పాస్ పుస్తకం, తో పాటు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, వ్యవసాయ అధికారుల ద్వారా ధృవీకరణ పత్రాలు తీసుకురావాలని తెలిపారు, అకాల వర్షాలకు వరి కోతలు కాకముందే రైతులకు ఇబ్బందులు కాకూడదని ఉద్దేశంతో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచ్ సిద్దిరాంరెడ్డి వివో సంతోష, సి.ఏ నర్సింలు కార్యదర్శి నాగరాజు సీసీ యశోద, కాంగ్రెస్ నాయకులు పెంట రెడ్డి, మల్లేశం, తిరుపతి రెడ్డి, సిద్దిరామ్ రెడ్డి, మహేష్,సురేష్, రాజు, జయరాం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలలో పోషణ మాసోత్సవాలు



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం మన వార్త ప్రతినిధి అక్టోబర్ 10:** రామవరం సెక్టార్ పరిధిలోని చిట్టీ రామవరం 1, 2 అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్వైజర్ పార్వతి ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గర్భిణీలు, బాలింతలు తక్కువ ఖర్చుతో దొరికే కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తరచుగా తీసుకోవాలి. బ్లడ్ పర్సంటేజ్ 11 12 పెరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలి. పప్పు దినుసులు కూడా మితంగా తీసుకుంటే శరీరానికి పోషణ లభిస్తుంది," అని సూచించారు. ఆమె ఇంకా పేర్కొంటూ, "అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు అందించే ఒక పూట భోజనం, పాలు, గుడ్డు వంటి ఆహారం సెంటర్‌లోనే తినాలి. కిశోర బాలికలు రోజుకు ఒక పల్లి చిక్కీ మాత్రమే తినాలి. బరువు పెరుగుదలను క్రమం తప్పకుండా గమనించాలి. బాల్య వివాహాలు జరగకుండా అందరం కట్టడి చేయాలి," అన్నారు. అలాగే 6 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లల బరువు ఎత్తుకు తగినట్టుగా ఉండేలా అంగన్వాడీ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. ప్రతి నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు బరువు కొలతలు పూర్తి చేయాలని సూచించారు. తల్లులతో కలిసి ప్రతిజ్ఞ తీసి, డోర్ టు డోర్ ర్యాలీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తులసిబాయి, భాస్తీ దావకన్ డాక్టర్ ఝాన్సీ రామ జిఎన్ఎమ్, హెల్పర్లు మీనా, కళ్యాణి, అటెండర్ భవాని, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 1వ తేదీన జీతాలు చెల్లించాలని వైద్య సిబ్బంది నిరసన



**జహీరాబాద్, అక్టోబర్ 10 (మన వార్త):** ప్రతి నెల 1 వ తేదీన జీతాలు చెల్లించాలని జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించే సిబ్బందికి నెల నెల జీతకాలు ఆలస్యంగా చెల్లిస్తున్నందుకు స్థానిక ఆసుపత్రి ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆలస్యంగా జీతాలు చెల్లించటం మూలానా బ్యాంకు అప్పుల వాయిదాలు, ఇంటి అద్దెలు సకాలంలో చెల్లించలేక పోతున్నామని వారు విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి సకాలంలో జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, కుమారస్వామి, విక్రమ్, శివరాణి, సంగమేశ్ తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


# బిసి 42 శాతం రిజర్వేషన్ పై హైకోర్టు స్టే బాధాకారం




**-రిజర్వేషన్లపై మూడు రాజకీయ పార్టీలు మూడు ముక్కల ఆట...**

**పెబ్బేరు.అక్టోబర్10 (మన వార్త ప్రతినిధి)** టీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ 42 శాతం రిజర్వేషన్లపైన మూడు రాజకీయ పార్టీలు మూడు ముక్కల ఆట ఆడుతున్నాయని తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మేము చేయాల్సింది చేశాము ఇక చేయాల్సింది బీజేపీ ప్రభుత్వం అని.బీజేపీ పార్టీ బీసీ కులగణ లో ముస్లింలు ఉన్నారు అందుకే ఇవ్వలేమని బి అర్ ఎస్ పార్టీ గోడ మీద పిల్లిలా ఎటు తేల్చుకోలేకపోతుంది బిసిలకు అన్ని విధాలుగా సరైన న్యాయం జరిగింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం లో ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలోనే గుర్తుచేశారు తెలంగాణ రాష్టంలో 60 శాతం ఉన్న బిసిలను78 ఏళ్లుగా అన్ని రంగాల్లో అణిచివేతకు గురి చేస్తూ విద్య వైద్య ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు కొనసాగుతున్న కుట్రలో భాగమే అని బీసీ కులాల పోరాటాల ఫలితంగా 42 శాతం తో బిసిలకు రాష్ట ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తెచ్చిందని టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్ అన్నారు.ఈ రోజు రాష్ట హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్ పై జి ఓ ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం అడ్డుకుంటుంది రెడ్డి జాగృతి అనేది స్పష్టంగా అర్థం అవుతుందని ఇప్పటికైనా ఈ అగ్రవర్ణ పార్టీలకు చెంచాలుగా మారిన కొందరు బీసీ నాయకులు సోయి తెచ్చుకోవాలని రామన్ గౌడ్ అన్నారు రాష్ట ప్రభుత్వం జివో 9 ని తెచ్చిన అది నిలబడదుఅని రాజకీయ పునరేకీకరణ ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిసిన కాలయాపన చేస్తూ అట్టి రిజర్వేషన్ పై హైకోర్టులో స్టె రావడానికి కారణం పాలక కాంగ్రెస్ తో పాటు ఈ దోపిడీ అగ్రవర్ణ ఆధిపత్య పార్టీ లైన బీజేపీ బిఆర్ఎస్ పార్టీల పాత్ర ఉందని ఇది బహుజన బీసీ సమాజం యొక్క ఆత్మగౌరవం పై సాగుతున్న దాడి అని మండి పడ్డారు బిసి రిజర్వేషన్ 42శాతం రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో చేర్చితేనె రక్షణ ఉంటుంద తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలక ప్రతిపక్ష పార్టీలకు చీమ కుట్టినట్లుగా లేకుండా వ్యవహారించాయని ఈ కుట్రల ఫలితమే హైకోర్టు స్టే అని అందుకే రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఈ అగ్రవర్ణ పార్టీల కుట్రలు తెలుసుకొని ఆ పార్టీల జెండాలు మోస్తు జై కొట్టటం మానుకోవాలని అన్నారు.

# తుల్జా భవాని మందిరంలో దొంగతనం




**జహీరాబాద్ అక్టోబర్ 10 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలం ఖాన్జమాల్పూర్ (భవానమ్మ పల్లె) తుల్జా భవాని మత మందిరంలో హుండీ ని దోచుకున్నారు. నవరాత్రులు మొదలుకుని విజయ దశమి పూర్తి అయ్యే వరకు భక్తులు హుండీ లో వేసిన డబ్బు, బంగారు, వెండి ఆభరణాల తో పాటు భవాని మాత విగ్రహం పై ఉన్న ఆభరణాలు మొత్తం దోచుకున్నట్లు తెలిసింది. దొంగలు గురువారం రాత్రి దొంగతనం చేసి హుండీని చెత్త కుప్పలో వేసి పారిపోయారు. సమాచారం అందుకున్న చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి విచారణ చేపట్టి, క్లూస్ టీమ్ అధికారులను రప్పించి ఆధారాల సేకరణ కార్యక్రమాలు చేపట్టారు.

# మక్క జొన్న మద్దతు ధర కోసం దద్దరిల్లిన మెట్ పల్లి మార్కెట్

**-వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు ఐక్య వేదిక డిమాండ్...**

**కోరుట్ల, అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి:**



క్వింటాల్‌కి రూ. 2420 మద్దతు ధర ఉన్నప్పటికీ, బహిరంగ మార్కెట్‌లో రూ. 1800 నుంచి 1900కు కూడా కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడంతో ఆవేదన చెందిన రైతులు మెట్‌పల్లిలో పెద్ద ఎత్తున ర్యాలీ మరియు ధర్నా నిర్వహించారు. జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి పిలుపు మేరకు స్థానిక రైతాంగం మెట్‌పల్లి మార్కెట్ యార్డ్ నుండి పాత బస్టాండ్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీగా తరలివచ్చి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు ఐక్య వేదిక అధ్యక్షులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ, చేతికి వచ్చిన మక్కజొన్న పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు దాళారుల బారిన పడి మోసపోకుండా ఉండేందుకు వెంటనే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, మద్దతు ధరకు మక్కల కొనుగోళ్లను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం, మరో నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, గత రబీ సీజన్‌కు సంబంధించిన సన్నదాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే, మారు మురళీ ధర్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల అకాల, అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు సంబంధించిన నష్టపరిహారం తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ శ్రీనివాస్ కి సమర్పించారు. రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని ఆర్డీఓ హామీ ఇవ్వడంతో రైతులు తమ ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్య వేదిక ఉపాధ్యక్షుడు మిట్టపెల్లి తిరుపతి రెడ్డి, చెరుకు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి, వేముల కర్ణాకర్ రెడ్డి, బందెల మల్లన్న, బద్దం మహేందర్ రెడ్డి, గడ్డం రాజి రెడ్డి, ఏలేటి చిన్నారెడ్డి, తోట శ్రీనివాస్, పిడుగు అంజయ్య, జావిడి దయాకర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, నర్సారెడ్డి, జేడి సుమన్, కుంట సాయిరెడ్డి, ఇప్ప రాజేందర్, కళ్లెం మహిపాల్, ఏనుగు గంగారెడ్డి తో పాటు వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చందానగర్ షోరూంలో "మైన్ డైమండ్స్"షోని ప్రారంభించింది..ప్రపంచంలో అతి పెద్ద జ్యువెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్



**శేరిలింగంపల్లి అక్టోబర్ 10 (వాన వార్త ప్రతినిధి)** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ.ఈ సంస్థ తమ చందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులుగా వినియోగదారులు,శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు,లైట్ వెయిట్ ఆభరణాలు,పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో 10 అక్టోబర్ నుండి 19 అక్టోబర్,2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది.ఈ "డైమండ్స్ షో"సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందండి. భరణాల తరుగు చార్జీలపై 30 వరకు తగ్గింపు పొందండి.వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30 వరకు తగ్గింపు.వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు.తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ధి పొందవచ్చు.ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు,బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర,ఏధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ.నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హెచ్ యు ఐ డి) బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన(ఐ జి ఐ)మరియు(జి ఐ ఏ)ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ,నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గురించి,విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,నేడు 400కి పైగా షోరూములు,14 హోల్ సేల్ యూనిట్లు,కార్యాలయాలు,డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా,కెనడా,యూకే,యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 14 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యూవెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్ 19వ స్థానం కైవసం చేసుకుంది.

# చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఆధ్వర్యంలో రాస్తారోకో



**-షాబాద్ మండల కేంద్రంలోని దుకానాలు బంద్ చేసి కందిహైవే లింక్ లో రాస్తా రోకో నిర్వహించడం తో స్థంభించిన వాహనాలు...**

**-బీసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ**

**షాబాద్ అక్టోబర్ 10 (మన వార్త ప్రతినిధి)** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో నేడు తెలంగాణ బందుకు పిలుపునిస్తున్నట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘాల అధినేత రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపునివ్వడం జరిగింది బీసీసిన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయ సూచన మేరకు చేవెళ్ల నియోజకవర్గంలో వివిధ మండలాలలో మరియు షాద్నగర్ నియోజకవర్గం లోని మండలాలలో బీసీ సేన నాయకులు పెద్ద ఎత్తున ధర్నా చేసి బీసీలకు 42% రిజర్వేషన్ అమలు కావాలని నినాదాలు చేస్తూ రాస్తారోకోలు నిర్వహించడం జరిగింది మండలంలోని తాసిల్దార్లకు వినతి పత్రం అందించారు బీసీ సేనకు మద్దతుగా వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు 40 సంవత్సరాల నుంచి బీసీలకు అన్యాయం జరుగుతుందని అగ్రకులాల వారు బీసీలకు ను అనుచివేతకు గురి చేస్తూ పబ్బం గడుపుతున్నారని సామాన్య ప్రజలను మోసం చేస్తూ జీవో నెంబర్ 9 ని ముందుకేస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తూ బీసీలను అణగదొక్కుతూ బీసీలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుదని ఉద్దేశంతో ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారు ఈ కార్యక్రమంలో బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ, మండల అధ్యక్షులు దయ్యాకర్ చారి, ఉపాధ్యక్షుడు బాలరాజ్, యువజన అధ్యక్షులు అజయ్ కుమార్, మల్లేష్, మహేందర్, విటలయ్య, బీసీ సేన నాయకులు శ్రీశైలం, క్యామ నారాయణ, బిజెపిరాము, రాఘవ చారి, స్వామిసార్, గోపాల్, కుమ్మరి శ్రీను, సత్యనారాయణ, మాజీసర్పంచ్ రవీందర్ యాదావ్, వెంకట్ యాదావ్, రమేష్ యాదావ్,మరంపల్లి వెంకటేష్ మరియు బీసీసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బిసి రిజర్వేషన్ సాధాన కోసం స్వచ్ఛంద బంద్



**అక్టోబర్ 10:మన వార్త ప్రతినిధి**

కొడిమ్యాల బిసి లకు జరుగుతున్న అన్యాయం పైన ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు చేస్తున్న అణిచివేత పైన గళం విప్పుతూ కోడిమ్యాల మండల పట్టణ బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో నేడు అన్ని విద్యా వ్యాపార సముదాయాలను మరియు మండల పట్టణ బంద్ కార్యక్రమం చేపట్టడం జరిగింది అనాది నుండి బీసీ వర్గాల పైన చిన్నచూపు కొనసాగుతుంది రాజకీయ విద్య ఉపాధి అంశాలకు ఆమడ దూరం లోనే ఉంచున్నారు 42 ఎట్టి పరిస్థితుల్లో కల్పిస్తామని చెప్పి తీర స్టే వచ్చేలా చూసి మోసం చేయడం చాలా దారుణం అన్నారు వెనుకబడిన తరగతుల షెడ్యూల్ కులాల తెగల మైనార్టీ ల ఐక్యత తో మన హక్కులను కాపాడుకొని సాధించుకునేదాక పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమములో అన్ని కుల సంఘాల ప్రతినిధులు ప్రజలు యువకులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు

# అందుగుల వీధిలో వాలీబాల్ కిట్లు ను అందజేసిన ములుగు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



**వెంకటాపూర్ రామప్ప అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్, దనసరి అనసూయ( సీతక్క) సూచనల మేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్న గారి సూచనల మేరకు,వాలీ బాల్ కిట్టు ప్రదానం చేసిన ములుగు నియోజక వర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి అందుగుల మీది గ్రామంలోని యువజన కాంగ్రెస్ నాయకులకు వాలీ బాల్ కిట్టు అందజేయడం జరిగింది,అనంతరం సుమన్ రెడ్డి , మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ప్రోత్సాహం కనబర్చి వారు ముందుకు వెళ్లాలని సూచించారు, క్రీడల పట్ల ఆసక్తి కనబరిచి వారి సత్తా చాటి గ్రామీనా, మండల, జిల్లా, స్థాయిల్లో వారి ప్రతిభను చాటాలని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా,,వెంకటాపూర్(రామప్ప)మండల యూత్ అధ్యక్షులు కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్ ,పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు, నితిన్,గణేష్,రాజేష్,రాజు, శ్రీను,వంశీ,మహేష్,వెంకటస్వామి,శ్యామ్, తదితరులు పాల్గొన్నారు....

## అధికారులు ఆర్టిఐ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి...




**-సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు (ఆర్టిఐ) చట్టం , 2005 పైన జిల్లా అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. శనివారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరం లో అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ , మండల , జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులకు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని , అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం , ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబు దారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా , నిర్ణీత గడువులో ఇవ్వగలుగు తారన్నారు. ఆర్ టి ఐ కి సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించడం లోఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు బాగా పని చేయడం జరిగింది. ఇప్పటి వరకు చాలా అప్లికేషన్ డీస్పోజ్ చేయడం జరిగింది. ముమ్మందు కూడా ఇలాగే ఎప్పటికప్పుడు ఆర్ టిఐ అప్లికేషన్ లను త్వరగా పరిష్కరించాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు ఈ చట్టంలో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే..ప్రతీ దరఖాస్తు కి సమాధానాన్ని ఇవ్వడం సులభ మన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృతిక , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ , అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో వ్యాసరచన పోటీలు




**గంభీరావుపేట .అక్టోబర్ 10 మనవార్త ప్రతినిధి.** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ తెలంగాణ వారి ఆదేశానుసారం, జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్) పి.ఓ. పాక ధర్మపురి, మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ లైఫ్ సైన్స్ వి.వాణి, డాక్టర్.కె. వి. బిక్షమయ్య, సూచరణ్ వారి ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ .ప్రొఫెసర్. వి. విజయలక్ష్మి అధ్యక్షతన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం " సందర్భంగా కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థుల చేత వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. కళాశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ఎంపికైనట్లయితే ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తారని ప్రిన్సిపాల్ తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి మించిన సంపద ఏదీ లేదు ఆనందంగా ఉండండి ఆరోగ్యంగా జీవించండి. అని విద్యార్థులకు హితవు పలికారు.ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేత



**గంభీరావుపేట. అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి.** నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మున్నపేట పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్న సందర్భంగా విద్యార్థులు సాయంత్రము 5:15 వరకు ఉండాల్సిన అవసరం ఉంది కావున ఈరోజు అల్పాహారం అందజేయడం ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదవడానికి అల్పాహారం అందించడం వారికి ప్రయోజనం చేకూరుతుందని తెలియజేశారు ఇట్టి అల్పాహారం తల్లిదండ్రుల సహకారంతో అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు టిఆర్టిఎఫ్ (తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ మాట్లాడుతూ గత సంవత్సరము ప్రభుత్వము విద్యార్థుల అందించిన మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పదో తరగతి విద్యార్థుల కొరకు స్నాక్స్ అందజేసే ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరనైనది ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ మారేపల్లి రాజు శనిగరం నారాయణ గుడి కాడి కొమరయ్య అజ్మీర కవిత జడల విజయ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాలని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా



భువనగిరి మండలం కేసారం గ్రామంలో శుక్రవారం రోజు మండల ప్రాథమిక పాఠశాలని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. స్కూల్ లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. రోజు మధ్యన భోజనం మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం పెడుతున్నారని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు గణితంలో తప్పు లేకుండా గుణింతాలు చెప్పడంతో విద్యార్థులను అభినందించారు.అనంతరం కేసారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయని , ఎన్ని నిర్మాణాల్లో ఉన్నాయని అవి ఏ దశలల్లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు అందరూ కూడా ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని , డబ్బులు తమ ఎకౌంట్ లో ఇప్పటి కప్పుడు వెంటనే పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసన



**గంభీరావుపేట. అక్టోబర్ 10 మనవార్త ప్రతినిధి.** గంభీరావుపేట బందుకు పిలుపు ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పాటీ రాజం విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ను వెంటనే బార్ కౌన్సిల్ నుంచి అతని మెంబర్షిప్ ను రద్దు చేసి, వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. అతనిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు సిజెఐ మీద దాడి ప్రజాస్వామ్యం పై మరియు భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి. ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి బహిరంగంగా రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు టేకుమల్ల బాలయ్య తోడేటి సుదర్శన్ టేకుమల్ల రాజు దోసల శంకర్ జీడి వెంకటేష్ ఏడ బోయిన శ్యాంసుందర్ టేకుమల్ల చక్రధర్ గాదం సంకీర్తన్ దుబాసి సతీష్ టేకుమల్ల చరణ్ బండ భాను బండ నిహాల్ గాదం హర్షవర్ధన్ దోసల ఉదయ్ బరిగేల సాత్విక్ దార బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు

## మానసిక ఆరోగ్యం ఉంటేనే సమాజ అభివృద్ధి: సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు




**కోరుట్ల అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి** ప్రతి ఒక్కరూ శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం పురోగమిస్తుందని మండల లీగల్ సర్వీసెస్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం మెట్పల్లి బార్ అసోసియేషన్ గదిలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.రోజురోజుకు పెరుగుతున్న ఒత్తిడి, యాంత్రిక జీవన శైలిలో ప్రతి ఒక్కరూ తమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీనియర్ సివిల్ జడ్జి ఉద్ఘాటించారు. మానసిక రోగులకు, వికలాంగులకు చట్టం అనేక హక్కులను కల్పించిందని, వారి పట్ల ఎవరైనా వివక్ష చూపితే అది చట్ట ప్రకారం శిక్షార్హం అవుతుందని ఆయన వివరించారు. ఈ వర్గాల హక్కుల పరిరక్షణకు న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్ తో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్మం ఒలిచి చెప్పులు కుట్టించిన మీ పాపం పోదు...

**-రూ. 400 కోట్ల పైగా అక్రమార్జన చేసిన బీఆర్ఎస్ నాయకులు నేడు బాకీ కార్డులు పట్టుకొని తిరగడం విడ్డూరం..**

**-రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి...**

**పెబ్బేరు.అక్టోబర్10 (మన వార్త ప్రతిని)** పది సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలను మోసం చేసి కోట్ల ప్రజాధనాన్ని



అక్రమంగా ఆర్జించిన మీరు తెలంగాణ ప్రజలకు మీ చర్మంతో చెప్పులు కుట్టించిన తప్పులేదని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదికలో,పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామ రైతువేదికలో వ్యవసాయ శాఖ తరపున ఏర్పాటు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే రైతులకు వేరుశనగ విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం రైతులకు అందజేయవలసిన రాయితీ పనిముట్లను,రాయితీ విత్తనాలను, రాయితీ ఎరువులను, రాయితీపై స్ప్రిన్క్లర్లను, రాయితీపై డ్రిప్ పైపులను, రాయితీపై అందించే యాంత్రికరణ తోపాటు ఇంకా అనేక వాటిని పూర్తిగా బందు పెట్టి కేవలం రైతుబంధు పేరుతో రైతులను మోసం చేసిందని ఆయన విమర్శించారు.వనపర్తిలో భూకబ్జాలు చేసి చెరువు కట్టల పేరున అభివృద్ధి మాటున రూ.400 కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన వ్యక్తులకు బాకీ కార్డులు పట్టుకొని తిరిగే అర్హత ఎక్కడిదని ఎమ్మెల్యే ప్రశ్నించారు.మొదటినుంచి రైతులని ఆదుకున్నది ఇందిరమ్మ ప్రభుత్వమేనని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలు తవ్వి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.లక్షల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నుంచి ఒక్క ఎకరానికి కూడా నేటికి నీళ్లు అందివ్వలేదని ఆయన విమర్శించారు.గతంలో తవ్విన కాలువలతోనే నేటికీ పాలమూరు సస్యశ్యామలంగా ఉందని, కేవలం డబ్బు సంపాదించాలనే నెపంతోనే ప్రాజెక్టులను వాడుకున్నారే తప్ప సాగునీరు అందించిన పాపాన పోలేదన్నారు.నేడు వనపర్తి లో ఓ వ్యక్తి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడిందని కార్డులు ముద్రించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నాడని,కొత్తగా జిల్లా ఏర్పాటయిన నాడు నిర్మించుకున్న ఎస్పీ కార్యాలయం మెడికల్ కళాశాల రోడ్ల వెడల్పు లాంటి అనేక పనులు చేసిన కాంట్రాక్టర్లకు దాదాపు 400 కోట్ల రూపాయలు బాకీ పడ్డ సన్నాసులు నేడు బాకీ కార్డులు పట్టుకుని తిరగడం హాస్యాస్పదం అని విమర్శించారు.పెబ్బేరు పట్టణంలో సంత దోచుకునేందుకు ప్రయత్నం చేసిన వ్యక్తులు, గుమ్మడం గ్రామంలో పాఠశాల పరిసరాల్లో ఉన్న మూడు ఎకరాలను కబ్జా చేసుకునేందుకు ప్రయత్నించిన నాయకులు నేటికీ ప్రజలకు బాకీ పడి ఉన్నారని ఆ బాకీలు తీర్చి ప్రజల్లో బాకీ కార్డు ప్రదర్శిస్తే సంతోషిస్తామని ఆయన అన్నారు.పాలమూరు బిడ్డ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదవిలో ఉన్నంతకాలం పాలమూరు అభివృద్ధికి పాటుబడతానని అందుకు కావలసిన నిధులను ప్రతి ఏటా 25 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ మనకందరికీ అండగా ఉందని కాంగ్రెస్ పార్టీ తోనే నేడు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీలాంటి అనేక కార్యక్రమాలు నిరుపేదలకు అందుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వేరుశనగ పంట సాగు చేసుకునే రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.వనపర్తి నియోజకవర్గానికి మొత్తం 2500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఇందులో మొదటి విడుదల 890 క్వింటాలను నేడు అధికారులు అన్నదాతలకు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఎన్నికలు ఏ సందర్భంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీని అఖండ విజయం సాధిస్తుందని దగాకో ర్ ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే ప్రసక్తిలో లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి , విజయ వర్ధన్ రెడ్డి,పెబ్బేరు మండల సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు రమేష్ గౌడ్,పెబ్బేరు మాజీ ఎంపీపీ కురుమూర్తి,వెంకటస్వామి,నాయకులు రంజిత్ కుమార్ సురేందర్ గౌడ్,యాపర్ల రాంరెడ్డి,గుమ్మడం రామ్ రెడ్డి,రంజిత్ కుమార్ శ్రీరంగాపురం నాయకులు శ్రీహరి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## సాయి శ్రీనివాస ఆసుపత్రి 26 వసంతాల వేళ.. ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం




**కోరుట్ల, అక్టోబర్ 10 మన వార్త ప్రతినిధి:** మెట్ పల్లి: స్థానిక సాయి శ్రీనివాస ఆసుపత్రి 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు ఆసుపత్రి ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్ మరియు సాయి శ్రీనివాస హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని నిపుణులైన వైద్యుల సేవలను ఉచితంగా పొందారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ హెడ్మాస్టర్ బెజ్జారపు మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హాస్పిటల్ వ్యవస్థాపకులు, చైర్మన్ బెజ్జరాపు శ్రీనివాస్, మేనేజ్మెంట్ సభ్యులు శ్రీ అవుట్ల లక్ష్మణ్, హాస్పిటల్ ఎండీ వెంకట సాయి పర్యవేక్షణలో శిబిరం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి, కంబ సురేశ్, హాస్పిటల్ సిబ్బందితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేయూ లో విద్యార్థులకు బాకీకార్డ్స్ ను పంపిణీ చేసిన టీఆర్ఎస్వీ

**హనుమకొండ అక్టోబర్ 10(మనవార్త ప్రతినిధి)**:కాకతీయ యూనివర్సిటీలో యూనివర్సిటీ లైబ్రరీ నందు కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ విద్యార్థుల బాకీకార్డును యూనివర్సిటీ లో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్.జట్టి రాజేందర్ మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ అధికారం కోసం ఇంటింటికి తిరుగుతూ గ్యారంటీ కార్డులను పంపిణీ చేసి, తెలంగాణ ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి ప్రతి ఏటా నిరుద్యోగ యువతకు రెండు లక్షలు ఉద్యోగాలు ఇస్తామని చేసిన హామీ ఏమైందని ప్రశ్నించారు,20వేల తో మెగా డీఎస్సీ అనిచెప్పి నిరుద్యోగులు దగా చేశారని,జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారని వారు గుర్తు చేశారు,గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలను



తమ ఉద్యోగాలుగా చెప్పుకొని నియామక పత్రాలు ఇవ్వడం సిగ్గుచేటని,మరోవైపు విద్యా గ్యారెంటీ పేరుతో 5లక్షల రూపాయలు హామీ గాలికి వదిలేసారని. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ చదువుతున్న ప్రతి అమ్మాయికి స్కూటీ హామీ ఇచ్చి మరిచారన్నారు.టెన్త్, ఇంటర్,డిగ్రీ ,పీజీ10000, 15000 ,25000,లక్ష అనీ రెండు సంవత్సరాలుగా వేలాదిగా పాసైన విద్యార్థులకు బాకీ పడ్డారని, ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ రాకపోవడంతో వేలాదిమంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడుతున్నాయని,బెస్ట్ అవైలబుల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు 150 విడుదల కాకపోవడంతో ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులను బయటకు పంపిస్తున్నారని ఇంతటి దుర్మార్గమైన రాష్ట్రంలో నడుస్తుందని.కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి దొంగనాటకాన్ని ఇక విద్యార్థులు సహించబోరని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉండి విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోవడం వారి పరిపాలనకు నిదర్శనం అని,అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు గొల్లిపల్లి వీర స్వామి,కొనకటి ప్రశాంత్,పస్తం అనిల్,పిన్నింటి విజయకుమార్, రాసూరి రాజేష్ ,నిరుద్యోగులు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్రలు

**-42 బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే విధించడం బాధాకరం...**
**-బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి...**
**-భువనగిరి మండల బిఆర్ఎస్ నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ పిలుపు...**



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డు కునేందుకు అగ్రకులాలు కుట్ర చేస్తున్నాయని భువనగిరి మండల బిఆర్ఎస్ నాయకులు టీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ మండిపడ్డారు. శుక్రవారం రోజు జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో 60 కి దగ్గరలో ఉన్న బీసీల జనాభా కి 42 శాతం రిజర్వేషన్లు సాధనకు కృషి జరుగుతుంటే ఓర్వలేని కొంతమంది కోర్టు ద్వారా అడ్డుకొని బీసీల పొట్ట కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అగ్రకులాల కోసం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు తెస్తే ఏ ఒక్కరు కూడా వ్యతిరేకించ లేదని గుర్తు చేశారు. బీసీ సమాజంలో ఎంతోమంది పేదలు ఉన్నారని వారికి మేలు చేసేటు వంటి 42% రిజర్వేషన్లను అడ్డుకోవడం దుర్మార్గమైందని అభివర్ణించారు. 42 రిజర్వేషన్ల విషయమై హైకోర్టు స్టే యివ్వడం బాధాకరమన్నారు. రిజర్వేషన్ల అడ్డుకునే కుట్రను ప్రతి ఒక్క బీసీ నాయకుడు ఖండించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం తో పాటు ఎన్నో ఉద్యమాల్లో ముందున్న బీసీలు నేటికీ హక్కుల సాధన కోసం రిజర్వేషన్ల కోసం ఉద్యమించాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు. బీసీ ప్రజలంతా చైతన్యమై రిజర్వేషన్ల సాధనకు ఐఖ్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అవసరమైతే బీసీ మంత్రులు , ఎమ్మెల్యేలు , ప్రజా ప్రతినిధులు రాజీనామా చేసి బీసీ ఉద్యమాన్ని ఉదృతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ఆక్రమణ పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు వినతి



**మునగాల అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి)**
తమ వీధి రోడ్డు ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ కాలనీ రోడ్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించి సిసి రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ మునగాల గ్రామపంచాయతీ పరిధిలోని 4వ వార్డుకు చెందిన కాలనీవాసులు శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ సరిత కు మరియు మునగాల గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ పూర్వకాలం నుండి ప్రధాన రహదారి వెంట పద్మావతి మహిళా పార్కు నందు చెరువు కట్ట నుండి నాగులమ్మ గుడికి వెళ్లే బజారు వరకు వరద నీరు వెళ్లేందుకు అలుగు కాలువ ఉండేదని కాలక్రమేనా నివాసాలు పెరగడంతో అలుగు కాలువపై బజారు ఏర్పడిందని , ఇట్టి అలుగు కాలువను కొంతమంది ఆక్రమించుకొని స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో, తమ వీధి ప్రజలు నిత్యం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, రైతులు ట్రాక్టర్ పై ధాన్యం మరియు పశువులకు గడ్డి మేత తెచ్చుకునేందుకు కూడా ఇబ్బంది పడవలసి వస్తుందని, కావున తక్షణమే అధికారులు స్పందించి ఆక్రమణలకు గురైన చెరువు కాలువ హద్దులను వెలికి తీసి ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమ యొక్క వీధి ప్రజలకు శాశ్వతంగా రోడ్డు సమస్యను పరిష్కరించి అట్టి రోడ్డుపై సిసి రోడ్డు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తంగెళ్ల యాదగిరి, తంగేళ్ల సాంబశివరావు, బత్తిని సూరి,తంగెళ్లనవీన్,తంగెళ్లఅజయ్,గుంటిపెల్లి పవన్, వెంకన్న, నాగేశ్వరరావు, జి శివ తదితరులు పాల్గొన్నారు.

# వాహన అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు



**మునగాల అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి)**
కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం వేయించడం మోటారు ట్రాన్స్పోర్ట్ చట్టరీత్యా విరుద్ధం అని మునగాల ఎస్సై ప్రవీణ్ అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించి, గుర్తించిన కార్లకు బ్లాక్ ఫిలిం తీపిస్తున్నట్లు తెలిపినారు. బ్లాక్ ఫిలిం వెనుక నేర సంఘటనలు జరిగిన సందర్భాలు ఉన్నాయి.వీటిని నిర్మూలించడంలో భాగంగా మండల పరిధిలో జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించి కార్లకు ఉపయోగించే బ్లాక్ ఫిల్మ్ ను తీసివేయడం జరిగినది. కావున వాహనదారులు సహకరించగలరు, ఎవరు కూడా బ్లాక్ ఫిలిం ఉపయోగించవద్దు ఎస్సై కోరారు.

# స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోకండి




**హనుమకొండ అక్టోబర్ 10(మనవార్త ప్రతినిధి)**:స్థానిక సంస్థలలో బీసీలకు కల్పించే 42 శాతం రిజర్వేషన్ల ప్రయత్నాలను అడ్డుకోవద్దని కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య విజ్ఞప్తి చేసినారు.యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జీవో నెంబర్ 9 పై తెలంగాణ హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను అడ్డుకోటానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి కాబట్టి రిజర్వేషన్లను సాధించటానికి బీసీలు కూడా ఆ అడ్డుకునే ప్రయత్నాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.2013 లో, 2019లో,2025 లో కూడా ఒకే వర్గానికి చెందిన వారు చట్టాలలో ఉన్న లోపాలను అడ్డం పెట్టుకుని బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తూ బీసీలకు అన్యాయం చేస్తున్నారని అభిప్రాయపడినారు.వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ తండు నాగయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనకి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించి రిజర్వేషన్ల సాధనకు సహాయ పడాలని విజ్ఞప్తి చేసినారు.ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల సాధనకి బిల్లు పెట్టినా సవరణ బిల్లు పెట్టినా జీవో జారీచేసినా రిజర్వేషన్లు సాధించలేకపోయింది కాబట్టి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రక్రియ ద్వారా రిజర్వేషన్లు సాధించే ప్రయత్నాలు చేయాలని అభిప్రాయపడినారు.ఉపాధ్యక్షులు డాక్టర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ రిజర్వేషన్ల సాధనకి కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ పక్షాన భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడతామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బిసి టీచర్స్ అసోసియేషన్ కి చెందిన డాక్టర్ తిరునహరి శేషు,డాక్టర్ సుధీర్, డాక్టర్ వీరస్వామి డాక్టర్ సతీష్ డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ చింతం ప్రవీణ్,డాక్టర్ రాజు,డాక్టర్ కళ్యాణి,డాక్టర్ సునీత,డాక్టర్ విజయకుమార్,డాక్టర్ సునీత,డాక్టర్ జోత్స్న,డాక్టర్ శ్రీధర్,డాక్టర్ గిరి,డాక్టర్ కిరణ్, డాక్టర్ కవిత,డాక్టర్ రాజేంద్రప్రసాద్,డాక్టర్ కుమార్,డాక్టర్ రమేష్,డాక్టర్ సదానందం,డాక్టర్ జె పి,డాక్టర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక



**కోదాడ అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి)**
కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ నెల 17,18 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికయ్యారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సదరన్ సైన్స్ డ్రామా జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా, మెమెంటో తో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవజాతి ప్రయోజనం కోసం శాస్త్ర, సాంకేతిక రంగాల ఆవశ్యకత, యువతపై మాదకద్రవ్యాల ప్రభావం వంటి అంశాలపై చేసిన డ్రామా పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయికి తమ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, గైడ్ టీచర్లు అశోక్ గౌడ్, లామ్ దేవరాజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# రాయబారం కుటుంబాన్ని పరామర్శించిన ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు




**వెంకటాపూర్ అక్టోబర్10 మన వార్త ప్రతినిధి**
వెంకటాపూర్ మండల లక్ష్మీదేవిపేట గ్రామంలోని ఇటీవలే మరణించిన రాయబారపు అరుణకుమార్ గారిని పరామర్శించిన.ములుగు నియోజక వర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి వారితో పాటు వెంకటాపూర్ మండల యూత్ అధ్యక్షులు కట్టేకోళ్ళ వెంకటేష్ యాదవ్ .అనంతరం మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని ములుగు నియోజక వర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి , తెలిపారు..అలాగే యూత్ నాయకులు మేకల రాజేష్, జానపట్ల రాజ్ కుమార్,బత్తుల గణేష్, పల్లకొండ శ్యామ్, పనికల రాజు, వెంకటస్వామి, బీరెల్లి రవితేజ, బండ నితిన్, రాకేష్, శ్రీను, రాజు, లక్ష్మీనారాయణ, రాజేష్, వంశీ, మహేష్ మరియు తదితర యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



**కోదాడ అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి)**
కోదాడ పట్టణ పరిధిలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని మండల లీగల్ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జాకీయా సుల్తానా మానసిక దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా మానసిక వికలాంగులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వపరంగా మానసిక దివ్యంగులకు అందవలసిన సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆశ్రమంలో మానసిక విద్యార్థులకు సేవ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, సీనియర్ న్యాయవాది గట్ల నరసింహారావు, మంద వెంకటేశ్వర్లు, చలం, నాగరాజు, కోర్టు సిబ్బంది, ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తాం...

# అంటూ ఊరికీ వస్తున్నారా..? జర జాగ్రత్త..!



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామ్.. అంటూ మీ ఊరి వీధుల్లోకి ఎవరైనా వస్తే తొందరపడి మీ ఇంట్లోని పాత మొబైల్ ఫోన్లను అమ్మేయకండి. ఇలా చేయడం వల్ల పీకల్లోతు చిక్కుల్లో పడతారని అధికారులు హెచ్చరిస్తున్నారు. సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ , ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి పోతాయ్. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్..ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు , మదర్ బోర్డు , సాఫ్ట్వేర్ సేకరించి , మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు. ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు. ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు. ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని , పాతవి , పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్ , హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు , ప్లాస్టిక్ సామాన్లు , ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగు తుంటాడని , పాతవి , పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్ , హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు , ప్లాస్టిక్ సామాన్లు , ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఈ నెల 12న చిన్నారులకు పల్స్ పోలియో కార్యక్రమం



**హనుమకొండ అక్టోబర్10(మనవార్త ప్రతినిధి):**అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులందరికీ తల్లిదండ్రులు ఈ నెల 12వ తేదీన(ఆదివారం)పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి పోలియో నిర్మూలనకు సహకరించాలని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత విభాగాల, ప్రోగ్రాం అధికారులతో పల్స్ పోలియో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్వో వై.వి. గణేష్ మాట్లాడుతూ దేశంలో గత 14 సంవత్సరముల నుండి పోలియో కేసులు నమోదు కానప్పటికీ కొన్ని పక్కనున్న దేశాలలో కేసులు నమోదవుతున్న కారణంగా కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా దేశంలోని 269 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా మన రాష్ట్రంలో హనుమకొండ జిల్లాతో పాటు ఐదు జిల్లాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందువలన ఈ నెల 12వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనుబంధ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు.గతంలో నిర్వహించిన మాదిరిగానే మున్సిపల్ కార్పొరేషన్ ,మహిళ శిశు సంక్షేమ శాఖకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, ఉపాధ్యాయులు,మహిళా సమాఖ్య గ్రూపులకు చెందిన వారు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేయాలన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం గురించి వివిధ మాధ్యమంలో ద్వారా ప్రజలకు తెలియజేయాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ.అప్పయ్య మాట్లాడుతూ ఈ నెల 12న బూతుల వద్ద మిస్ అయిన పిల్లల కోసం13,14,15 వ తేదీల్లో బృందాలు ఇంటింటికి తిరిగి చుక్కలు వేస్తారని ఆయన చెప్పారు.జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301)మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు (472)పోలియో చుక్కల కేంద్రాలను (17)ట్రాన్సిట్ పాయింట్లు అలాగే మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పల్స్ పోలియో బూతులలో పని చేస్తాయన్నారు. అదే రోజున హైరిస్క్ ఏరియాలలో పిల్లలకు మొబైల్ బృందాలు పోలియో విధులు నిర్వహిస్తాయి.ఇటుక బట్టీల ప్రాంతాలు,స్లమ్ ఏరియాలు,తాత్కాలిక వసతి ఏర్పాటు చేసుకున్న ప్రాంతాలు పనిచేసే ప్రాంతాలు,మై గ్రేటెడ్ లేబర్ నివసించే ప్రాంతాలలో ఐదేళ్ల చిన్నారులను గుర్తించి టీకాలు వేయుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.అలాగే బస్టాండ్ లో,రైల్వే స్టేషన్ లో ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,స్వచ్ఛంద సంస్థలు,మహిళా సమాఖ్య సభ్యులు,మున్సిపల్ ,పంచాయతీ సిబ్బందిపాల్గొనాలని డా.అప్పయ్య విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి,జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్,మున్సిపల్ కార్పొరేషన్ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్మోహన్ రావు,టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్లడాక్టర్ ఇక్త దార్ అహ్మద్ ,ట్రై సిటీస్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెంటాల కేశవరెడ్డి,డి ఎల్ పి ఓ గంగాభవాని,జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, 108 ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీ నసీరుద్దీన్,ఎం శ్రీనివాస్,వ్యాక్సిన్ విభాగం నుండి రమేష్ సునీల్ జయంతి ,శిరీష,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**మునగాల అక్టోబర్ 10 (మన వార్త ప్రతినిధి)**

మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామం పరిధిలోని సెయింట్ ఆన్స్ స్కూల్ నందు శుక్రవారం ఆర్.టి.ఐ చట్టం పై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి పాల్గొని ఆర్టిఐ ఆక్ట్ వల్ల మనకు ఎలాంటి హక్కులు పొందవచ్చు మరియు గవర్నమెంట్ ఆఫీసర్స్ మరియు ప్రైవేటు సంస్థలు గవర్నమెంట్ సంస్థలు మనకు సంబంధించినటువంటి సమాచారాన్ని ఎలా పొందాలి అనే విషయాల పైన సీఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాచార హక్కు చట్టం ఫలాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మునగాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల దిష్టిబొమ్మల దగ్ధం...

**-బీసీ నాయకులకు పోలీసులకు మధ్య వాగ్వాదం.**
**-సర్ది చెప్పడంతో నిరసనను విరమించుకున్న నాయకులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల




శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు బీసీల రిజర్వేషన్ను అడ్డుకున్న , రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల , దిష్టిబొమ్మను దహనం చేసే "నిరసన" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అక్కడికి వచ్చిన పోలీసులు నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం జరిగింది. ఇరువురి మధ్య కొద్దిసేపు తోపులాటతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బీసీ నాయకులకు పోలీసులకు మధ్యన కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో శాసన సభలో చట్టం చేసి , స్థానిక సంస్థల ఎన్నికలు 42% తో ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించ వలసి ఉండగా , కొందరు రిజర్వేషన్ వ్యతిరేక శక్తులు , బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకునే దురుద్దేశంతో హైకోర్టుకు , సుప్రీం కోర్టుకు వెళ్లడం , బీసీల 42 శాతం రిజర్వేషన్లను నిలిపి వేసి , స్థానిక ఎన్నికలను ఆపడంతో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్ , గాజుల క్రాంతి కుమార్ , తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ , భువనగిరి పట్టణ మాజీ కౌన్సిలర్ వడిచెర్ల కృష్ణ యాదవ్ , నాయకుడు పిట్టల బాలరాజ్ ముదిరాజ్ , సిరికొండ శివకుమార్ రజక , రత్న రాజు వంజరి , రామకృష్ణ యాదవ్ తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సహృదయ ఆశ్రమంలో మానసిక ఆరోగ్య చట్టం పరిధుల అంశాలపై అవగాహన...




**-హాజరైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాయగిరిలోని సహృదయ వయో వృద్ధుల ఆశ్రమంలో మానసిక ఆరోగ్య చట్టం , పరిధులు అంశంపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మానసిక వికలాంగులకు రాజ్యాంగ హక్కులు కల్పించబడ్డాయని వారికి న్యాయ సహాయం న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా అందచేసి వారి హక్కుల సాధికారతకు అందరం కృషి చేయాలని , దీనికై జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ పథకం ఏర్పాటు చేయడమైనది , మనో న్యాయ్ ఏర్పాటు చేయడమైందని తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య అధికారి డా ప్రీతి స్వరూప్ మానసిక ఆరోగ్యం , వారికి అందించే వైద్య విధానం అంశాలపై తెలియచేశారు. కార్యక్రమంలో బొల్లేపల్లి పీ హెచ్ సి డాక్టర్లు యామిని , మురళి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సఖి కేంద్రం అడ్మిన్ , సభ్యులు , వయో వృద్ధులు , నర్సింగ్ స్టాఫ్ , ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ ఘవాయి పైన జరిగిన దాడిని నిరసిస్తూ ఈ నెల 13న చలో కలెక్టరేట్



**-కందుకూరి సోమన్న మాదిగ...**

**హనుమకొండ అక్టోబర్ 10(మనవార్త ప్రతినిధి):**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ర్ గవాయి పైన దాడి చేసిన వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు.ఈరోజు ఏకాశిల పార్క్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఈ దేశ అత్యున్నత న్యాయ స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న బిఆర్ గవాయి పైన దాడి జరగడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు మరియు బిఆర్ గవాయి ఒక దళిత బిడ్డ కాబట్టి ఆయనపై జరిగిన దాడిని యావత్తు దేశం లో ఉన్న దళిత సమాజం పైన మరియు న్యాయ వ్యవస్థ మీద భారత రాజ్యాంగం మీద జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని అన్నారు. బిఆర్ గవాయి గారు దళితుడు కాబట్టే దళితులు మమ్మల్ని ఏం చేయలేరు అనే అహంకారం ఆ దాడి చేసిన లాయర్ లో ఉంది కాబట్టే కోర్టు హాలు అని చూడకుండా ఈ దేశ అత్యున్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నాడని కూడా లెక్క చేయకుండా తన కాలికి ఉన్న బూటును తీసి గవాయి పైన విసిరాడని ఇది ముమ్మాటికి అహంకార చర్య అని అన్నారు.79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఒక దళితుడు ఈ దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి అవడాన్ని జీర్ణించుకోలేక తప్పుడు కారణాలు చూపిస్తూ ఆ లాయర్ దాడి చేశాడని దాడి వెనుక కుల అహంకారం కనిపిస్తుందని కుల అహంకారంతో దాడి చేసిన ఆ వ్యక్తి పైన దేశద్రోహం కేసు నమోదు చేసి దాడి చేసిన లాయర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గవాయి పైన జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని దాంట్లో భాగంగా ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని ఈ యొక్క కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రతి దళిత బిడ్డ సంఘాల కతీతంగా సోమవారం రోజున కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి వందలాదిగా తరలివచ్చి గవాయి కి మద్దతుగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహా కార్యక్రమం నిర్వహణ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 10( మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అర్బన్ ప్రాజెక్ట్ కొత్తగూడెం ప్రాజెక్టులో మధుర బస్తి సెక్టార్ ప్రకాష్ నగర్ 1 సెంటర్లో ఈరోజు పోషణ మహా పోషణ మాసం మాసంలో భాగంగా ప్రకాష్ నగర్ 1 సెంటర్లో సిడిపిఓ తోట పద్మశ్రీ ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం ఎలా తయారు చేసుకోవాలి గర్భిణీలు బాలింతలు తక్కువ ఖర్చుతో దొరికే ఆకుకూరలు కూరగాయలు పండ్లు పప్పు దినుసులు సేవించాలని బ్లడ్ పర్సంటేజ్ 11 నుండి 12 వరకు పెంచుకోవాలి చెప్పారు ప్రతినెల బరువు పెరిగేలా జాగ్రత్త వహించాలని అంగన్వాడీలో ఒక పూట భోజనం పాలు గుడ్డు పౌష్టికాహారం తీసుకోవాలని కిషోర్ బాలికలు రేపటి తల్లులు కాబట్టి వారికి పల్లీ చిక్కిసు మిల్లెట్ చికీస్ ఇవ్వడం జరుగుతుంది రోజు కోటి చొప్పున నెల రోజులకి ఒకేసారి ఇవ్వడం జరుగుతుంది కాబట్టి కిషోర్ బాలికలు రోజుకొకటి తినడం వల్ల వాళ్లకి బ్లడ్ ఇంప్రూవ్ అవుతుందని చక్కెర ఆయిల్ లేని ఆహారం తీసుకోవాలని మునగాకు ప్రాముఖ్యత గురించి వివరించారు తరువాత గర్భిణీలకు శ్రీమంతాలు పిల్లలకి అన్న ప్రసన్న అక్షరాభ్యాసాలు చేయించడం జరిగింది సిడిపిఓ తోట పద్మశ్రీ సూపర్ వైజర్ వెంకటరమణ అంగన్వాడీ టీచర్స్ మరియు మరియు బస్తి పెద్దలు తల్లితండ్రులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు

## యధా విధిగా ప్రజావాణి కార్యక్రమం...



**-నెడోక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి , వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు రావొచ్చని తెలిపారు.

## పెన్షన్ వాలిడేషన్ బిల్లు రద్దుచేయాలి..




**జమ్మికుంట,అక్టోబర్ 10,( మన వార్త ప్రతినిధి):** ఏఐఆర్ఆర్ఎఫ్, ఎన్సిసిపిఏ, ఫోరమ్ ఆఫ్ నేషనల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఎఫ్ ఓ సి పి ఏ పిలుపుమేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విశ్రాంత కార్మికులు జమ్మికుంట బ్రాంచి ఆద్వర్యంలో స్టేషన్ ముందు నిరశన తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు, జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ పెన్షనర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లు అయినటువంటి పెన్షన్ వాలిడేషన్ బిల్లు 2025ను రద్దు చేయాలి,అందరికి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలి,8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసి వెంటనే అమలు పరచాలి. కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోవు కాలంలో విడతల వారిగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం ఆర్ పి డబ్ల్యు ఏ శాఖ కార్యదర్శి శీలం మల్లేశం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కు రైలు ప్రయాణంలో రాయితీలను పునరుద్దరించాలి. మరియు పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ యం.డి ఖాజామొయినొద్దీనన్, ట్రెజరర్ యం.డి ఖాదర్ ఖాన్, బి.సాంబయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.రాజయ్య, ఎస్ పోచయ్య, ఎన్సిసిపిఏ లో భాగస్వాములైన తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగే చంద్రయ్య, శీలం సారభద్ర స్వామి నాతోపాటు 100 మంది పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రిస్టల్ కాటన్ సీడ్స్ ఆధ్వర్యంలో సిసిహెచ్ 369 పత్తి క్షేత్ర ప్రదర్శన

**వేములవాడ అక్టోబర్ 10 ( మన వార్త ప్రతినిధి )**
రాజన్న సిరిసిల్ల వేములవాడ మండలం మారుపాక గ్రామంలో క్రిస్టల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు ముధం శ్రీకాంత్ పత్తి క్షేత్రంలో శుక్రవారం రోజున క్షేత్ర ప్రదర్శన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాలను సైతం తట్టుకొని అధిక దిగుబడిని ఇస్తుందని చూసిన రైతులు చెట్టుకు సుమారు 50 నుండి 70 కాయలు వరకు ఉన్నాయని సుమారు ఎకరానికి 12 నుండి 15 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రిస్టల్ కంపెనీ ప్రతినిధి టీబీమ్ మనోహర్ రెడ్డి ఎఫ్ఓ అశోక్ రెడ్డి శ్రీలత ట్రేడర్స్ వేములవాడ శ్రీనివాస్ తదితర డీలర్లు మరియు రైతులు పాల్గొనడం జరిగింది పత్తి క్షేత్రాన్ని చూసి రైతులందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు వచ్చే సంవత్సరం క్రిస్టల్ సిసిఎహెచ్ 369 మేము కూడా వేస్తామని రైతులందరూ తెలిపారు

## బీసీలకు ద్రోహం చేసిన పార్టీలను బహిష్కరిస్తాం




**వేములవాడ అక్టోబర్ 10(మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల విద్య, ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్లను అడ్డుకున్నది రెడ్డి వర్గమేనని అయన పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి అడ్డంకిగా మారిన కొంతమంది రెడ్డి నాయకులు ఇకపై బీసీల ఓట్లు అడిగే హక్కు లేరని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల బిల్లు (GO MS No.9) పై స్టే వచ్చేంతవరకు రెడ్డి సంఘ నాయకులే బీసీలకు వ్యతిరేకంగా కోర్టు కేసులు వేసినట్లు, ఆ కేసుల వెనుక రెడ్డి రాజకీయ నాయకులే ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులకు ఆర్థిక సహాయం కూడా అదే వర్గం నుండి వచ్చినదని తెలిపారు. రెడ్డి కులానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు బీసీల తరఫున సానుభూతి ప్రకటించకపోవడం బాధాకరమని బత్తుల మహేందర్ యాదవ్ అన్నారు. ఇకపై ఎన్నికల్లో పోటీచేసే రెడ్డి నాయకులకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదని, బీసీలంతా ఐక్యంగా కలిసి వారిని రాజకీయంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. అగ్రకులాలైన బ్రాహ్మణులు, వైశ్యులు, వెలమలు, కమ్మలు వంటి వర్గాలు బీసీలపై కేసులు వేయకపోయినా రెడ్లే ఎందుకు వేశారనే ప్రశ్న ప్రతి బీసీ మనసులో తలెత్తుతోందని పేర్కొన్నారు. రెడ్డి కులం చేసే రాజకీయ కుట్రలను బీసీలు క్షేత్ర స్థాయిలో ఎదుర్కోవాలని, ఇకపై వారికి ఓట్లు వేయకూడదని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులు కిషన్ రెడ్డి, రామచందర్ రావు వంటి వారు గవర్నర్‌ను కలసి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించమని ఒక్కసారి కూడా అడగలేదని విమర్శించారు. రాష్ట్రంలో బీసీల పెద్ద ఉద్యమం జరుగుతున్నా బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్పందించకపోవడం విచారకరమని, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది రెడ్డి నాయకులు కూడా బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించారని అన్నారు. ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు సంతృప్తికరంగా లేవని, ఆయన ధోరణి బీసీలకు అన్యాయం చేసినట్టుగా ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ గవర్నర్ జిస్టు దేవ్ వర్మపై బీజేపీ కుట్రలు ప్రభావం చూపాయని ఆరోపించారు. బీసీలకు ద్రోహం చేసిన రాజకీయ పార్టీలను బహిష్కరిస్తామని బీసీ సంక్షేమ సంఘం హెచ్చరించింది. "జై బీసీ జై జై బీసీ" నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నూనె మల్లేశం, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మొగిలి కరుణాకర్, అర్బన్ మండల అధ్యక్షుడు పార్వతి మహేశ్, వాసం మల్లేశం యాదవ్, ముర్గం అంజయ్య, నక్క కొమురయ్య, శీలం శ్రీనివాస్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## కుడా చైర్మన్ ని సన్మానించిన ఇళ్ళందకుంట దేవస్థాన చైర్మన్..



**జమ్మికుంట, అక్టోబర్ 10( మన వార్త ప్రతినిధి):**
హన్మకొండలో కాకతీయ అర్బన్ డెవల్మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డిని మండల మాజి అధ్యక్షుడు ఇళ్ళందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు వారి కుడా ఛాంబర్ లో మర్యాదహపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్, ఉప్పుల అమరేందర్ రెడ్డి, వేణు చారి తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత కోల్పోయిన రాజన్న లడ్డూ పై పట్టింపు లేదు విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం



**వేములవాడ అక్టోబర్ 10( మన వార్త ప్రతినిధి)**
రాజన్న ఆలయ లడ్డూను భక్తులు మహాప్రసాదంగా భావిస్తారు. ఒకప్పుడు రంగు, రుచి, వాసనలతో శుచి శుభ్రతలతో లడ్డూలు తయారయ్యేవి. రాజన్న లడ్డు పేరు వింటేనే జిహ్వాచాపల్యం కలిగేది. ప్రసాదంగా ఓ చిన్న లడ్డు ముక్కను నోట్లో వేసుకోగానే మహదానందం కలిగేది. కానీ నేడు లడ్డు తయారీ పూర్తిగా మొక్కుబడి తంతుగా మారింది. బరువు తప్ప నాణ్యత కోల్పోయింది. లడ్డూ తయారీకి వాడాల్సిన దిట్టం కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తయారీలో శుచి శుభ్రత పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం మీద లడ్డు తయారీ ఓ మొక్కుబడి తంతుగా భావిస్తుండడం వల్ల రుచిలో రారాజుల ఓ వెలుగు వెలిగిన రాజన్న గుడి లడ్డూ ఒక్క బరువు తప్ప అన్నీ కోల్పోయి వెలవెలబోతోంది. ఇప్పుడు స్వీట్ లడ్డుకూ. రాజన్న గుడి లడ్డుకూ పెద్దగా తేడా లేకుండా పోయింది. లిపవిత్రత, నాణ్యత కాపాడాలి. VHP జిల్లా సహాయ కార్యదర్శి గడప కిషోర్ రావు లడ్డు తయారీ పూర్తిగా వ్యాపారం గా మార్చేశారు. తయారీలో శుచి, శుభ్రత పాటించడం లేదు. భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా ఆలయ అధికారులు ప్రసాదాల తయారీ లు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రసాదాల నాణ్యతపై భక్తులతో కలిసి ఉద్యమిస్తాం.

## రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం..



**కరీంనగర్,అక్టోబర్10 ( మన వార్త ప్రతినిధి):**
బీసీ రిజర్వేషన్లకు హైకోర్టు స్టే విధించడం పై నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దగ్ధం మరియు రాస్తారోకో నిర్వహించారు. హైకోర్టు బీసీ రిజర్వేషన్లపై స్టే విధించడంపై బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో రెడ్డి జాగృతి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ , రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని తీర్మానం అసెంబ్లీలో చేసి గవర్నర్ దగ్గర బిల్లు పంపి జీవో నెంబర్ 9ని రిజర్వేషన్ పెంచుతూ ఇవ్వడం దీనిపై రెడ్డి జాగృతి సంఘం వాళ్లు కోర్టుకు వెళ్లడం దారుణం యావత్ బీసీలను అవమానించినట్లే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం కల్పిస్తే ఏ బీసీ సంఘం గానీ ఏ బిసి నాయకుడు గాని కోర్టుకు వెళ్లలేదు 8శాతం లేని వాళ్లకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చినా కూడా బీసీ సంఘాలు ఆందోళనలు చేయలేదు 52 శాతం పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో కల్పిస్తే రెడ్డి జాగృతి సంగం కక్షతో కోర్టులో కేసు వేసి బీసీల నోట్లో మన్ను కొట్టారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ చారి , యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , జిల్లా ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , బోయిని ప్రశాంత్ బియ్యం తిరుపతి , జిఎస్ ఆనంద్, కుసుంబ ఆదర్శ్, గంగిపల్లి అరుణ, దేవరకొండ సంతోషి లక్ష్మి మరియు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం...




**–హైకోర్టు తీర్పుతో నిరాశే మిగిలింది...**
**–ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం సహకరించకపోయినా , గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాక పోయినాహొమా ముఖ్యమంత్రి ఒంటరి పోరాటం చేశారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పద్ధతిహొప్రకారం రిజర్వేషన్లు కల్పించాం. కులగణన చేయడంతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాం. బీసీ నోటికాడి బువ్వహొఅందకుండా పోయింది. అయినా మేం నిరాశ చెందం..మా పోరాటం యధావిధిగా కొనసాగుతుంది. మా ప్రభుత్వం న్యాయపోరాటాన్ని కొనసాగిస్తుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడతాం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలు ఇప్పటికైనా బీసీ లహొ ఆవేదనను అర్థం చేసుకోవాలి. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పని సరిగా రిజర్వేషన్లు సాధించుకోవడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు.

## ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయండి..



**–ఇన్చార్జి ప్రణవ్...**

**వీణవంక,అక్టోబర్10( మన వార్త ప్రతినిధి):**
ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల కారణమైన ఓటు హక్కును బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని, దీనిపై కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పోటీ చేస్తున్నారని, ఆ పోరాటానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ముందు వరసలో ఉంటుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రోజున వీణవంక మండల కేంద్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆయన మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ వీణవంకలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని ప్రజలకు మరింత సేవ చేసేందుకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యాలయం ఉపయోగించుకోవాలని సూచించారు. దేశంలో బీజేపీ పార్టీ ఏ విధంగా ఓటు చోరీ చేస్తుందో రాహుల్ గాంధీ వివరించి చెప్పారని, దీనిపై ఎన్నికల సంఘం స్పష్టమైన ఆధారాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దాంట్లో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో వీణవంకలో మొదలు పెట్టామని అన్నారు. ఈ మేరకు డిక్లరేషన్ ఫాం పై ప్రణవ్ సంతకం చేసి డీసీసీ కార్యాలయానికి పంపారు. అదే విధంగా బూత్ స్థాయి నుండి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేసి పంపాలని దీన్ని ఐదు రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. ప్రజల్లో ఓటు చోరీపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందని దాని కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ ఇచ్చామని, బీసీలకు 42 శాతం ఇచ్చే వరకు కృషిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీల కోసం కొట్లాడుతుంటే బీజేపీ బిఆర్ఎస్ పార్టీలు లోపాయికార ఒప్పందంతో ప్రజలను మభ్యపెడుతున్నారని వ్యక్తం ఆగ్రహం చేశారు. ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకే ఎన్నికలకు వెళ్తామని పీసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ తెలిపారని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు. వీణవంక మండల పరిధిలోని మల్లన్నపల్లి, ఘన్ముక్ల గ్రామాల నుండి పెద్ద ఎత్తున బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుంది అని, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఆదుకోవాలని ఎమ్మెల్యేని కోరిన ఐడిఎస్ఎంటి కాలని ప్రజలు





**జహీరాబాద్, అక్టోబర్ 10 (మన వార్త):** ప్రైవేటు వ్యక్తులు వచ్చి మా ఇండ్లను ధ్వంసం చేస్తూ, కాలనీలో ఉన్న రోడ్లను, నీటి పైపులను, ధ్వంసం చేస్తూ ప్లాట్లను స్వాధీనం చేసుకుంటున్నారని, స్థానిక ప్లాట్ల లబ్ధిదారులు, కాలనీ వాసులు జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుకు మొర పెట్టుకున్నారు. అక్రమంగా వచ్చి తమ పై దౌర్జన్యం చేస్తున్న వారి నుండి రక్షణ కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. జహీరాబాద్ పట్టణం ఐడిఎస్ఎంటి కాలనీలోని 158 సర్వే నెంబర్ లోని తమ ఇంటి స్థలాలను, ఇండ్లను గత వారం పది రోజుల నుంచి ప్రైవేట్ వ్యక్తులు వచ్చి యంత్రాల సహాయంతో ప్లాట్లను చదును చేస్తూ, ఇండ్లను కూలుస్తున్నారని తమరికి న్యాయం చేయాలని బాధితులు ఎమ్మెల్యేకు వేడుకున్నారు. తాము ప్లాట్లను గత 15, 20 సంవత్సరాల క్రితం పురపాలక సంఘం జహీరాబాద్ వారు నిర్దేశించిన రుసుమును చెల్లించి కొనుగోలు చేశామని, అట్టి కాలనీలో ప్రభుత్వం రోడ్లను, మురికి కాలువ లను విద్యుత్ సౌకర్యాన్ని కూడా కల్పించారని అన్నారు. ప్రవేట్ వ్యక్తులు వచ్చి పది ఎకరాల భూమి తమదని కోర్టు మాకు ఉత్తర్వులు ఇచ్చిందని, రహదారు లను, మురికి కాలువలను, మంజీరా నీటి పైపులను ధ్వంసం చేస్తూ పోలీస్ బందోబస్తు తో తమ ప్లాట్ల చుట్టూ కంచె ఏర్పాటు చేస్తున్నారని వాపోయారు. గతంలో పురపాలక సంఘం వారే ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని, ఇప్పుడు ఇట్టి భూమి ప్రవేట్ వ్యక్తులదని వారు కూడా రావడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తనవి రెక్కాడితే కానీ డొక్కాడని జీవితాలనీ, తమ ఇళ్ల స్థలాలను కాపాడే విధంగా న్యాయం చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి సమస్యను తెలిపారు. బాధితులకు అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నామా రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, నాయకులు వెంకటేశం గుప్తా, నరసింహారెడ్డి బాధితులు ఉన్నారు.

## మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నిరసన..




**జమ్మికుంట, అక్టోబర్ 10( మన వార్త ప్రతినిధి):**
ఎస్జిటీ సర్ ప్లేస్ పోస్టులను హైస్కూల్లో పీఈటి పోస్టుగా మార్చడం పై నిరసిస్తూ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జమ్మికుంట విద్యా వనరుల కేంద్రం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గుడిమిల్ల బలరాం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలోని ఎస్జీటీ సర్ ప్లేస్ పోస్టులను తగ్గించి హై స్కూల్ లో పి ఇ టి పోస్ట్ గా ఇస్తూ ప్రాథమిక పాఠశాలలను నిర్వీర్యం చేయడమే అని, ఇప్పటికే మేము డిమాండ్ చేస్తున్నా తరగతికి ఒక ఉపాధ్యాయున్ని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు పి ఎస్ హెచ్ ఎం పోస్ట్ ఇవ్వాలని కోరుచుంటే ఇవ్వకుండా, ప్రైమరీ పాఠశాలల ఉనికిని కోల్పోవడం కోసం ప్రభుత్వం చర్యలకు పాల్పడడం చాలా దారుణమైన విషయమని, విద్యా వ్యవస్థలో ప్రాథమిక దశ చాలా ప్రాముఖ్యమైనది, ఇంటి నిర్మాణానికి పునాది ఎంత గట్టిదో ప్రాథమిక పాఠశాలలు కూడా పునాది లాంటివే, ఈరోజుల్లో ప్రతి తల్లిదండ్రులు రెండు, మూడు సంవత్సరాలకే ప్రవేట్ పాఠశాలకు పంపిస్తున్న తరుణంలో మూడు సంవత్సరాలు ప్రైవేట్ పాఠశాలలకు అలవాటు అయిన వ్యక్తి మరి ఆరు సంవత్సరములు నిండగానే ఒకటో తరగతికి ఏ విధంగా మళ్లీ తిరిగి వస్తాడో ఒకసారి ప్రభుత్వము ఆలోచన చేసి, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక తరగతుల అనుమతిని కేటాయించాలని, సర్ ప్లేస్ ఉన్న ఎస్జీటీ పోస్టులను పిఇ టి పోస్టులుగా మార్చకుండా ఉండాలని డిమాండ్ చేశారు. దబ్బేట రవీందర్ మాట్లాడు తూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు సంఖ్యతో సంబంధం లేకుండా తరగతి కి ఉపాధ్యాయ పోస్టును మంజూరు చేసి ప్రాథమిక పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని, ఎమ్మెల్సీ ఓటు హక్కు లేక పోవడమే మాకు జరుగుతున్న అన్యాయంగా భావిస్తున్నామని, ఎమ్మెల్సీ ఓటు హక్కుకై పోరాడాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారని తెలిపారు. సర్ ప్లేస్ ఉన్న ఎస్జీటీ పోస్టులను పిఇ టి పోస్టులుగా మార్చకుండా ఉండాలని జమ్మికుంట సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయులందరూ మూకుమ్మడిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్జిటి ఐక్యవేదిక కన్వీనర్ గుడిమిల్ల బలరాం, సభ్యులు దెబ్బేట రవీందర్, నాగరాజు, మేదుదుల నాగరాజు, టి. వేణుగోపాల్, రాజిరెడ్డి, కుమారస్వామి, విజయ్ ,సురేష్ ,రాజు, సారంగం, అంజన్ ప్రసాద్,,తిరుపతి, రాహుల్,ప్రసాద్, ప్రవీణ, రాణి, సంధ్యారాణి ,సంధ్య, శిరీష, సుమీర, హర్షియా, రాగిణి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' తాజా అప్‌డేట్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు మరోసారి ఉత్సాహాన్ని కలిగించే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇటీవల విడుదలైన చిత్రం మంచి విజయాన్ని నమోదు చేయడంతో, ఇప్పుడు అభిమానుల చూపు పూర్తిగా ఆయన తదుపరి ప్రాజెక్ట్ "ఉస్తాద్ భగత్ సింగ్ ' మీదే ఉంది. ఇంతకు ముందు ఈ చిత్రం 2026 మహాశివరాత్రి సందర్భంగా విడుదలవుతుందన్న వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే తాజా ఇంటర్వ్యూలో నిర్మాత రవి కిరణ్ ఈ అంశంపై స్పందిస్తూ స్పష్టతనిచ్చారు. రవి కిరణ్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ తన భాగం షూటింగ్ పూర్తిచేశారు. దర్శకుడు హరీష్ శంకర్ రేపటి నుంచి కొత్త షెడ్యూల్ మొదలుపెడుతున్నారు. షూటింగ్‌లో ఇంకా 20 నుంచి 25 రోజుల పని మిగిలి ఉంది. ఆ తర్వాత నిర్మాణం పూర్తవుతుంది. ప్రేక్షకులకి అనుకూలంగా ఉండే డేట్‌ని చూసి మూవీని రిలీజ్ చేస్తామని రవి కిరణ్ అన్నారు.దీంతో సమ్మర్ 2026లో సినిమా థియేటర్లకు వచ్చే అవకాశం ఉన్నట్లు ట్రేడ్ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి. అయితే నిర్మాత మాత్రం ఇంకా అధికారిక విడుదల తేదీ నిర్ణయించలేదని చెప్పారు. ఈ సినిమాను హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న విషయం తెలిసిందే. గతంలో 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరూ మళ్లీ కలుస్తుండటంతో అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. ఈ మూవీకి సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. ఈ ముగ్గురు కాంబినేషన్‌లో సినిమా వస్తుంది అంటే మరోసారి మాస్ ఫ్యాన్స్ కి పండగే అని చెప్పాలి. చిత్రంలో రాశీ ఖన్నా, శ్రీలీలా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ ఇద్దరూ టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉన్న నటీమణులు. బ్యూటీతో పాటు పెర్ఫామెన్స్ పరంగా కూడా ఈ చిత్రానికి వారు కీలకంగా మారనున్నారు. తాజాగా విడుదలైన %బా+% మూవీ విజయంతో పవన్ స్టార్డమ్ మరింత పటిష్టంగా మారింది. దీని ప్రభావం 'ఉస్తాద్ భగత్ సింగ్'పైన భారీగా కనిపిస్తోంది. పవన్ పాత్ర స్టైల్, పవర్, మాస్ యాంగిల్ అన్నీ కలగలిసిన క్యారెక్టర్‌గా డిజైన్ చేశారని సమాచారం. ఈ సినిమాతోను పవన్ మరో మంచి హిట్ కొట్టడం ఖాయం అంటున్నారు.

## ''ఐపీఎల్ వేలం డిసెంబర్ 15కు లాక్?''




టీ20 క్రికెట్ అభిమానులకు మరొకసారి ఉత్సాహం చేకూరే సమయం దగ్గరపడింది. మహిళా ప్రీమియర్ లీగ్ వేలం తేదీలను ప్రకటించిన బీసీసీఐ , ఇప్పుడు ఐపీఎల్ వేలానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. లిలిడిసెంబర్ 15లిలి తేదీని ప్రధానంగా పరిశీలిస్తుండగా, లిలిడిసెంబర్ 13 నుంచి 15 మధ్య ఏ రోజైనాలిలి వేలం జరిగే అవకాశం ఉన్నట్లు క్రికెట్ వర్గాల సమాచారం. ఫ్రాంచైజీలతో చర్చలు ముగిసిన వెంటనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.రీటెన్షన్ డెడ్‌లైన్ కూడా అదే దిశగా కదులుతోంది.లిలి జట్లకు ప్లేయర్లను కాపాడుకునే అవకాశం లిలివేలం జరిగే తుది రోజంతవరకేలిలి ఉంటుందని బీసీసీఐ స్పష్టంచేసినట్లు సమాచారం. అంటే, ఆఖరి నిమిషం వరకూ జట్లు తమ స్క్వాడ్ కంబినేషన్లను మలచుకునే అవకాశం ఉంది.ఈసారి వేలం ఎక్కడ? దేశంలోనా? విదేశాల్లోనా?గత రెండు సీజన్లుగా ఐపీఎల్ వేలం విదేశీ నేలపై జరిగిన విషయం తెలిసిందే.17వ సీజన్ వేలం – దుబాయ్‌లో, 18వ సీజన్ మెగా వేలం – సౌదీ అరేబియా, జెడ్డా సిటీ సక్సెస్‌ఫుల్ ఆర్గనైజేషన్ తర్వాత "ఈసారి కూడా విదేశాల్లోనేనా?" అనే చర్చ క్రికెట్ సర్కిల్‌లో ఊపందుకుంది. అయితే, ఈసారి దేశంలోనే వేలం నిర్వహించే ఆలోచన కూడా బీసీసీఐలో ఉందని లోపలి వార్తలు చెబుతున్నాయి. విదేశాల్లో గ్లామర్, గ్లోబల్ రీచ్ ఉన్నాం లిలిహోమ్ గ్రౌండ్ ఫీలింగ్ కోసం అభిమానులు దేశీయ వేలాన్ని కోరుకుంటున్నారు.ఫ్రాంచైజీల ప్లానింగ్ ఫుల్ స్పీడ్‌లో వేలం తేదీ క్లోజ్ అవుతున్న కొద్దీ, అన్ని టీమ్ మేనేజ్‌మెంట్‌లు డేటా అనలిస్ట్‌లు, స్కౌటింగ్ టీమ్స్‌తో కలిసి ప్రత్యర్థి జట్ల స్ట్రాటజీని చదువుకునే పనిలో పడిపోయాయి.ఉన్న ప్లేయర్ల కాంట్రాక్టులు, కొత్త ట్యాలెంట్‌ల హీట్ మ్యాప్‌లు, దేశీయ క్రికెట్‌లో మెరిసిన యంగ్‌స్టర్లపై దృష్టిం అన్నీ ఇప్పుడు వర్క్‌డెస్క్‌ల్లోనే చర్చ.

## ఫ్లాప్‌ల మధ్య ఒక్క హీరోయిన్ సెన్సేషన్!"



ప్రస్తుతం ఓ హీరోయిన్ త్రోబ్యాక్ ఫోటో ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అప్పట్లో బొద్దుగా కనిపించిన ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు మాత్రం సన్నజాజి తీగల మారిపోయింది. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. కానీ మలయాళంలో ఆమె నటించిన ఒక్క మూవీ భారీ విజయాన్ని అందుకుంది. దీంతో ఇప్పుడు ఏ స్టార్ హీరో సాధించలేని రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. దక్షిణాది సినీప్రియులకు ఇష్టమైన హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో ఆమె చేసిన సినిమాలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో మలయాళీ ఇండస్ట్రీకి షిఫ్ట్ అయ్యింది. అక్కడ బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ దూసుకుపోతుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆమె నటించిన సినిమా ఏకంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. పైన ఫోటోలో కనిపిస్తున్న ఈ అమ్మడు.. కీర్తి సురేష్ బెస్ట్ ఫ్రెండ్. అలాగే స్టార్ హీరోలతో సినిమాలు చేసిన హీరోయిన్. ఆమె మరెవరో కాదు.. కేరళ కుట్టి కళ్యాణి ప్రియదర్శన్. డైరెక్టర్ ప్రియదర్శన్, ఒకప్పటి హీరోయిన్ లిస్సీ దంపతుల కుమార్తె. ప్రస్తుతం మలయాళంలో అనేక హిట్స్ అందుకున్న ముద్దుగుమ్మ కళ్యాణి. ఇటీవల మలయాళంలో కళ్యాణి నటించిన లోక చాప్టర్ 1, చంద్రాయం ఓడుం కుతిరాయుం చాదుం కుతిరాయుం చిత్రాలు విడుదలయ్యాయి. ఇందులో లోక మూవీ రూ.300 కోట్ల క్లబ్ లోకి చేరింది. 2017లో అక్కినేని అఖిల్ నటించిన హలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీ ఫ్లాప్ అయ్యింది. కానీ అందంతో కట్టిపడేసింది కళ్యాణి. ఆర్కిటెక్చరల్ డిజైన్ చదివిన కళ్యాణి, నటనలోకి రాకముందు చిత్ర పరిశ్రమలో పనిచేసింది. విక్రమ్ 'ఇరుముగన్' , హృతిక్ రోషన్ 'క్రిష్ 3' చిత్రాలలో కళ్యాణి ఆర్ట్ డైరెక్టర్ అసిస్టెంట్‌గా పనిచేసింది. మలయాళంలో 'వరణే అవశ్యముండ్' సినిమాతో అరంగేట్రం చేసింది. మరక్కర్ అరబికడలింటే సింహం, బ్రో డాడీ, హృదయం, తల్లుమల వంటి చిత్రాలతో పాపులర్ అయ్యింది.

## ఏడో శతకంతో చెలరేగిన యశస్వీ.. పటిష్ట స్థితిలో టీమిండియా..!




తొలి టెస్టులో ఇన్నింగ్స్ విజయంతో వెస్టిండీస్‌ను ఓడించిన భారత్ రెండో టెస్టులోనూ అదరగొడుతోంది. టాపార్డర్ బ్యాటర్లు దంచేయగా మొదటి రోజే మూడొందలు కొట్టింది టీమిండియా. విండీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న ఓపెనర్ యశస్వీ జైస్వాల్(173 నాటౌట్)దూకుడే మంత్రగా చెలరేగి సెంచరీతో గర్జించాడు. మూడో స్థానంలో పాతుకుపోవాలనుకుంటున్న సాయి సుదర్శన్ (87) అర్ధ శతకంతో తడాఖా చూపించడంతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. వీరిద్దరి జోరుకు ఆఖర్లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(20 నాటౌట్) సమయోచిత బ్యాటింగ్ తోడవ్వగా భారత్ తొలి రోజు ఆట ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025–27లో భారత జట్టు జోరు చూపిస్తోంది. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ సమం చేసిన టీమిండియా స్వదేశంలో వెస్టిండీస్ భరతం పడుతోంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ విజయంతో విండీస్‌ను మట్టికరిపించిన భారత్ రెండో టెస్టులోనూ డ్రైవింగ్ సీట్లో ఉంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (173 నాటౌట్: 253 బంతుల్లో 22 ఫోర్లు),సాయి సుదర్శన్(87) దంచికొట్టారు.కరీబియన్ జట్టుపైనే తొలి టెస్టు శతకం బాదిన యశస్వీ.. తనకు ఇష్టమైన ప్రత్యర్థిపనై ఆకాశమే హద్దుగా చెలరేగాడు. విండీస్ బౌలర్లకు కొరకరాని కొయ్యలా మారిన ఈ లెఫ్ట్ హ్యాండర్ సుదర్శన్‌తో కలిసి రెండో వికెట్‌కు 193 పరుగుల భాగస్వామ్యంతో జట్టును పటిష్టస్థితిలో నిలిపాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న భారత జట్టుకు ఓపెనర్లు శుభారంభమిచ్చారు. తొలి టెస్టులో సెంచరీతో మెరిసిన కేఎల్ రాహుల్ (38) త్వరగానే ఔటైనా.. ఆ తర్వాత వచ్చిన సాయి సుదర్శన్ (87) క్రీజులో పాతుకుపోయాడు. వికెట్ బౌలింగ్‌కు సహకరించని పిచ్ మీద ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (173 నాటౌట్), అతడు పరుగుల పండుగ చేసుకున్నారు. ఈ క్రమంలోనే యశస్వీ తన కెరీర్లో ఏడో టెస్టు శతకం పూర్తి చేసుకున్నాడు. అర్ధ శతకం తర్వాత 58 పరుగులు వద్ద వారికన్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన సుదర్శన్ ఎక్కువ సేపు క్రీజులో నిలవలేకపోయాడు. టీ తర్వాత అతడు వారికన్ ఓవర్లో ఎల్బీగా ఔటయ్యాడు. అనంతరం కెప్టెన్ శుభ్‌మన్ గిల్(20 నాటౌట్)తో యశస్వీ మరో హాఫ్ సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ అజేయంగా నిలవడంతో తొలి రోజు ఆట ముగిసే సరికి భారత్ రెండు వికెట్ల నష్టానికి రన్స్ చేసింది.

## గర్ల్‌ఫ్రెండ్‌తో తొలిసారి కెమెరాకు చిక్కిన హార్దిక్ పాండ్యా



స్టార్ క్రికెటర్, టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. భార్య నటాషాతో విడాకుల అనంతరం హార్దిక్ మళ్లీ డేటింగ్‌లో ఉన్నారంటూ కొంతకాలంగా తెగ ప్రచారం జరుగుతోంది. మోడల్, నటి మహియెకా శర్మ తో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు పాండ్యా మరోసారి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాడు. రూమర్డ్ గర్ల్‌ఫ్రెండ్ మహియెకాతో పాండ్యా చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నాడు. తాజాగా వీరిద్దరూ ముంబై ఎయిర్‌పోర్ట్ లో కెమెరాకు చిక్కారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఇక విడాకుల అనంతరం మహియెకాతో హార్దిక్ పాండ్యా కనిపించడం ఇదే తొలిసారి. దీంతో డేటింగ్ వార్తలు నిజమే అంటూ నెటిజన్లు చెప్పుకుంటున్నారు. నటాషాతో విడాకులు ప్రకటించిన అనంతరం పాండ్య బ్రిటీష్ సింగర్ జాస్మిన్ వాలియాతో కొన్నిరోజులు డేటింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇది కూడా కొన్నిరోజులకే బ్రేకప్ అవ్వగా.. తాజాగా మహియెకా శర్మతో డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరలవుతున్నాయి. మొదటగా ఈ పుకార్లు రెడిట్ అనే సోషల్ మీడియా ద్వారా ప్రారంభం అయ్యాయి. ఇందులో ఒక పోస్ట్‌లో మహియెకా షేర్ చేసిన ఒక సెల్ఫీ బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక వ్యక్తి బ్లర్‌గా కనిపించాడు. అయితే అతడు హార్దిక్ పాండ్యానే అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అంతేగాకుండా మహియెకా పోస్ట్‌లలో ఎక్కడో హార్దిక్ జెర్సీ నంబర్ 33 కనిపించడాన్ని కూడా ఒక యూజర్ గుర్తించారు. మరోవైపు ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తూ.. హార్దిక్, మహియెకా ఇద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు ఫాలో అవుతున్నారని అభిమానులు గమనించారు. కొన్ని ఫోటోలలో ఇద్దరూ ఒకే రకమైన బాత్‌రోబ్ ధరించినట్లు కూడా గుర్తించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను కూడా నెటిజన్లు సోషల్ మీడియాలో బయటపెట్టారు. ఆసియా కప్ కోసం హార్దిక్ దుబాయ్‌లో ఉన్న సమయంలో మహియెకా కూడా అక్కడికి వెళ్లినట్లు వార్తలు రావడంతో ఈ పుకార్లు మరింత పెరిగాయి. ఇప్పుడు తొలిసారి ఇద్దరూ జంటగా కనిపించడం ఆ రూమర్స్‌కు బలం చేకూర్చింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# జి ఎస్ టి తో ధరలు భారీగా తగ్గుతాయన్నారు...?




**-సామాన్య మధ్యతరగతి ప్రజలను పండుగలు చేసుకోమన్నారు.?**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జీఎస్టి అమలుతో నిత్యవసర వస్తువులు భారీగా తగ్గుతాయన్నారు..? సామాన్య మధ్యతరగతి ప్రజలను పండుగలు చేసుకోమని ప్రగల్బాలు పలుకుతూ ప్రజలకు బీరకాయలో నెయ్యి ఉందనే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.ఎక్కడ ధరలు అక్కడే ఉన్నాయి.. ఎక్కడ ధరలు తగ్గియో అధికారులు చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. వినియోగదారులను మోసగిస్తున్న వ్యాపారులు పాత ధరలతోనే వస్తువుల విక్రయాలు చేస్తూన్నారు.పూర్తిస్థాయిలో అమలుకాని కొత్త విధానం..ఇంకా సామాన్యుల్లో కానరాని అవగాహన..పోస్టర్ల ఆవిష్కరణకే అధికారులు పరిమితం అయ్యారు. సామాన్యులకు ఊరటనిచ్చేలా కేంద్ర ప్రభుత్వం చాలా వస్తువులపై , నిత్యావసర సరుకులపై జీఎస్టీని తగ్గించినా..వ్యాపారులు మాత్రం దోపిడీ ఆపడం లేదు. చాలామంది వినియోగదారులకు జీఎస్టీ తగ్గిన విషయం పెద్దగా తెలియక పోవడంతో పాత ధరకే వస్తువులను విక్రయిస్తున్నారు. వినియోగ దారులపై భారం మోపుతూ మోసగిస్తున్నారు. జీఎస్టీ 2.0 విధానం అమల్లోకి వచ్చి పది రోజులు పైబడింది. గత నెల 22 నుంచి సుమారు 83 కేటగిరిలకు సంబంధించిన వస్తువులు , సేవలు , మందులపై కేంద్రం జీఎస్టీ శ్లాబ్ తగ్గించింది. గతంలో నాలుగు శ్లాబ్‌లు ఉంటే..ప్రస్తుతం రెండు శ్లాబ్‌లకే పరిమితం చేసింది. కానీ ఎక్కడా ఇవి పూర్తిస్థాయిలో అమల్లోకి రావడంలేదు. వ్యాపారులు అసలు ధర చెప్పడం లేదు. పాత సరుకు ఉందనే కారణంతో పాత ధరలే వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాత సరుకు ఎంత ఉందో చెప్పే వారెవరూ కనిపించడంలేదు. తగ్గిన జీఎస్టీ శ్లాబ్ వల్ల ప్రజలకు ఎప్పటికి ప్రయోజనం లభిస్తుందనేదానిపై స్పష్టత లేదు. అధికారులు మాత్రం జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామంటూ ప్రకటనలకే పరిమితమవు తున్నారు. కానీ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారుల మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.ఆఫర్లు అంటూ ప్రకటనలు..టీవీలు , ఏసీలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు , కార్లు , మోటారు సైకిళ్లపై కొంతవరకూ ధర తగ్గినట్లు చెబుతున్నారు. కార్లపై రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకూ తగ్గగా , మోటారు సైకిళ్లపై రూ.15 వేల వరకూ తగ్గింది. టీవీ ల పై రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకూ తగ్గిస్తున్నారు. కానీ ఇవన్నీ దసరా ఆఫర్లతో కలిపి అమ్ముతున్నట్లు వ్యాపారులు పే వినియోగ దారులు వాపోతున్నారు.కొన్న సరుకులకు బిల్లులు ఇవ్వరు..కొనే సరుకులుపై జీఎస్టీ స్లాబ్ తగ్గించింది ఇంతా. అన్న వివరాలు వినియోగదారునికి బిల్లులు ఇస్తే కదా అసలు విషయం బయటకు వస్తుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. జీఎస్టీ స్లాబ్ విధానము తగ్గిన తరువాత కూడా ఇక్కడ పాత ధరలకే అమ్మకాలు చేస్తున్నారనీ వినియోగదారులు వాపోతున్నారు. తగ్గిన జీఎస్టీ అమలుపై అధికారులు తనిఖీలు చేయాలి.భువనగిరి గంజ్ మార్కెట్ యార్డ్ లో తగ్గించిన జీఎస్టీ స్లాబ్ విధానము తగ్గిన తర్వాత కూడా ఇక్కడ అమలు విధానాలపై అధికారులు తనిఖీలు చేయడము లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ జీఎస్టీ స్లాబ్ విధానము తగ్గిన తర్వాత కూడా ఇక్కడ అమలు చేయడం లేదనీ ఇక్కడ పూర్తి స్థాయిలో చర్చ జరుగుతుంది. ఇప్పటి కైన అధికారులు జోక్యం చేసుకొని పట్టణాల్లో జిఎస్టీ అమలు చేసే విధానాన్ని అమలులోకి తేవాలని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితుని అందజేత..




**జమ్మికుంట, అక్టోబర్ 10( మన వార్త ప్రతినిధి):** పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ అందజేశారు.జమ్మికుటకు చెందిన మహేందర్ అనే వ్యక్తి పట్టణంలో తన చరవానికి పోగొట్టుకొని జమ్మికుంట పోలీస్ స్టేషన్ సిఐని సంప్రదించాడు. ఫోన్ల ఐఎంఈఏ నంబర్ ద్వారా సీ ఈ ఐ ఆర్ పోర్టల్ తో మొబైల్ ని పట్టుకొని బాధితునికి అందజేశారు. ఎవరైనా తన మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్నప్పుడు వెంటనే సీ ఈ ఐ ఆర్ పోర్టల్ లో అప్లోడ్ చేపించుకోవాలని సీఐ సూచించారు.

# సీతంపేట గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై డి ఎల్ పి ఓ విచారణ...



ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులలో తాజా మాజీ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి అవినీతికి పాల్పడ్డాడని ఎంపీటీసీ సభ్యులు తెడ్ల ఓదెలు గత నెల 22న జిల్లా కలెక్టర్కు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం డిఎల్పిఓ పాత శ్రీనివాస్ సీతంపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఎంపీటీసీ సభ్యుడు తెడ్ల ఓదెలతోపాటు పలువురు వార్డు సభ్యుల నుండి అవినీతి ఆరోపణలకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్ వెంకటస్వామి నుండి అవినీతి ఆరోపణలపై వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు డి పి ఓ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో అవినీతి ఆరోపణల వివరాలను సైతం పరిశీలించడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను సీజ్ చేశామని పూర్తిస్థాయిలో రికార్డును పరిశీలించిన మీదట నివేదికను జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ కు అందజేయనున్నట్లు చెప్పారు.

# కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలకుచదువుతోపాటు క్రీడలు అవసరమే



**-సీఐ వెంకట రాజ గౌడ్...**

**రామాయంపేట అక్టోబర్ 10 ( మన వార్త ప్రతినిధి )**

విద్యార్థులు కష్టపడి చదివితే.. ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజ గౌడ్ అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతూనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన పేర్కొన్నారు. విద్యార్థికి చదువు ఎంత ముఖ్యమో.. క్రీడలు కూడా అంతే ముఖ్యమని క్రీడల ద్వారా మానసికంగా శారీకంగా దృఢంగా ఉంటామని అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి యాదగిరి, ఎస్సై రాజేష్, కమిటీ సభ్యులు తిరుపతి, జిపి స్వామి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# వావిలాల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవం..



**జమ్మికుంట, అక్టోబర్ 10( మన వార్త ప్రతినిధి):** వావిలాల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం వావిలాల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం నిర్వహించారు.సభలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పాల్గొని చిన్నారులకు అన్నప్రాసన చేశారు.చక్కెర,నూనె,ఉప్పు వాడకంపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. తల్లులకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం పురుషులకు వంటల పోటీ నిర్వహించారు. అరోగ్య మహిళ కార్యక్రమంపై అవగాహణ కల్పించారు . మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబానికి రక్ష అని కుటుంబంలో మహిళల పాత్ర ముఖ్యమని, వారు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులూ ఉండవని అన్నారు.అరోగ్య మహిళా కార్యక్రమమును ప్రతి మహిళా వినియోగించుకొని అరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా లబ్ది పొందాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం మహిళలకు అరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరోగ్య పరిరక్షణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పోషకాహారం గురించి ,వ్యక్తిగత పరిశుభ్రత గురించి,,చేతుల పరిశుభ్రత గురించి అవగాహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి,హెల్త్ సూపర్వైజర్ కుసుమ కుమారి, కార్యదర్శి రాము, అంగన్వాడి టీచర్లు రేష్మ, గౌతమి,జ్యోతి, స్వర్ణలత,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అయ్యా కలెక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఇల్లీగల్ ట్యాంకర్లను ఎలా వదిలేసారు



**-స్వాధీనం చేసుకున్న బయో డీజిల్ ని ఏం చేశారు...**

**-ఐదు టాంకర్లు దొరికితే రెండు ట్యాంకర్లను ఎలా వదిలేశారు...**

**-టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, అక్టోబర్ 10, మనవార్త.** మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఇల్లీగల్ బయో డీజిల్ ట్యాంకర్లను నిబంధనలకు విరుద్ధంగా ఎలా వదిలేసారో సమాధానం చెప్పాలి అంటున్న టీ పి సి సి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో బయో డీజిల్ ని అక్రమంగా రవాణా చేసి విక్రయాలకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను మేడ్చల్ ఎస్ ఓ టీ పోలీసులు అదుపులోకి తీసుకొని దుండిగల్ పోలీసులకు అప్పగించారు. వనస్థలిపురానికి చెందిన దాచేపల్లి సాయి కొంతకాలంగా బయో డీజిల్ను నెల్లూరు జిల్లా రాజుపాలెం లోని శ్రీపాద పెట్రో కెమికల్ నుంచి అక్రమ మార్గంలో నగరానికి తీసుకువచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. ఈ అక్రమ దందాపై సమాచారం అందుకున్న మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బౌరంపేట బంగారం మైసమ్మ ఆలయం సమీపంలో దాడులు నిర్వహించి ఐదు ట్యాంకర్లను 20 వేల లీటర్ల బయో డీజిల్ ను స్వాధీనం చేసుకుని దుండిగల్ పోలీసులకు అప్పగించగా వారు కేసు నమోదు చేసి అట్టి వ్యక్తులను రిమాండ్ కు తరలించి 5 ట్యాంకర్లను సీజ్ చేశారు. సీజ్ చేసిన ఐదు టాంకర్లలో రెండు ట్యాంకర్లను మేడ్చల్ కలెక్టర్ మరి నిబంధనలకు విరుద్ధంగా రిలీజింగ్ ఆర్డర్ ఎలా ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. సాధారణంగా ఇల్లీగల్ ట్యాంకర్లు సీజ్ అయితే మూడు నెలల తర్వాత రిలీజింగ్ ఆర్డర్ తో కోర్టు నుంచి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ పది రోజుల వ్యవధిలోనే రిలీజింగ్ ఆర్డర్ ఇచ్చి ట్యాంకర్లను వదిలేశారు. ఇప్పటికైనా కలెక్టర్ ఇలాంటి ఇల్లీగల్ టెంకర్లపై కఠిన చర్యలు తీసుకుని నిబంధనలకు లోబడి రిలీజింగ్ ఆర్డర్ ఇవ్వాలని అలాగే ఆ రెండు ట్యాంకర్లను నిబంధనలకు విరుద్ధంగా ఎలా వదిలేశారో సమాధానం చెప్పాలని, సీజ్ చేసిన బయో డీజిల్ ను ఎవరికి అప్పగించారు, ఎవరి స్వాధీనంలో ఉందో కూడా తెలియపరచాలని కోరుతూ, ఇంకోసారి ఇలాంటి ఇల్లీగల్ ట్యాంకర్లకు సహకరించకుండా నిబంధనల ప్రకారం వెళ్లాలని లేనిపక్షంలో సివిల్ సప్లై మంత్రికి మెమోరాండం ఇస్తామని, కలెక్టర్ పై హైకోర్టుకు వెళ్తానని టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ తెలిపారు.

# టీసీఎస్ లాభం రూ.12,075 కోట్లు




న్యూఢిల్లీ: ఐటీ సర్వీసుల దిగ్గజం టీసీఎస్ ప్రస్తుత ఆర్థి క సంవత్సరం రెండో త్రైమాసికం (క్యూ2)లో రూ.12,075 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్జించిన రూ.11,909 కోట్లతో పోల్చితే లాభం 1.4్న పెరిగింది. బీఎఫఎసఐ సహా విభిన్న విభాగాల్లో ఏర్పడిన వృద్ధి లాభం పెరగడానికి దోహదపడిందని టీసీఎస్ వెల్లడించింది. ఇదే కాలంలో కంపెనీ ఆదాయం 2.39్న వృద్ధితో రూ.64,259 కోట్ల నుంచి రూ.65,799 కోట్లకు పెరిగింది. ఏప్రిల్–జూన్ త్రైమాసికంతో పోల్చితే మాత్రం ఆదాయం 3.7్న పెరిగినా లాభం 5.3్న క్షీణించింది. మొత్తం కాంట్రాక్టు విలువ లేదా టీసీవీ (కాంట్రాక్టు కాలపరిమితిలో సంబంధిత కస్టమర్ నుంచి ఆశిస్తున్న ఆదాయం) రెండో త్రైమాసికంలో వెయ్యి కోట్ల డాలర్లున్నట్టు కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సమీర్ సెక్సారియా అన్నారు. ఈ త్రైమాసికంలో అన్ని విభాగాల్లోనూ మంచి వృద్ధిని తాము నమోదు చేసినట్టు సమీర్ చెప్పారు. మధ్యంతర డివిడెండ్: ఒక రూపాయి ముఖ విలువ గల ఒక్కో షేరుపై 11 రూపాయల రెండవ మధ్యంతర డివిడెండును టీసీఎస్ ప్రకటించింది. నవంబరు 4వ తేదీన ఈ డివిడెండును చెల్లిస్తారు. డివిడెండు పొందేందుకు అక్టోబరు 15 రికార్డు తేదీగా నిర్ణయించారు. బీఎసఈలో గురువారం టీసీఎస్ షేరు 1.16్న లాభంతో రూ.3,061.95 వద్ద ముగిసింది.డేటా సెంటర్ల కోసం ప్రత్యేక అనుబంధ సంస్థ ఇన్‌ఫ్రా, టెక్నాలజీ ఆధారిత సేవలందించగల ఏఐ, స్వతంత్ర డేటా సెంటర్ల ఏర్పాటు కోసం పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ ఒకటి ఏర్పాటు చేయనున్నట్టు కంపెనీ ప్రకటించింది. దేశంలో 1 గిగావాట్ సామర్థ్యం గల డేటా సెంటర్ కోసం ఒక ప్రత్యేక వ్యాపార విభాగం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపింది. అలాగే మార్కెటింగ్ క్లౌడ్, సీఆర్ఎం, డేటా క్లౌడ్, ఏజెంట్ ఫోర్స్, ఏఐ అడ్వైజరీ సర్వీసుల్లో స్పెషలైజేషన్ గల అమెరికాకు చెందిన లిస్ట్‌ఎంగేజ్ కంపెనీని 7.28 కోట్ల డాలర్లకు కొనుగోలు చేసినట్టు తెలియ చేసింది. మారుతున్న వ్యాపార ముఖచిత్రానికి దీటుగా కంపెనీ పునర్నిర్మాణం పేరిట టీసీఎస్ ఒక్క త్రైమాసికంలోనే (జూలై–సెప్టెంబరు) సుమారు 20 వేల మందికి ఉద్వాసన చెప్పినట్టు కంపెనీ వెబ్‌సైట్‌లోని గణాంకాలు తెలుపుతున్నాయి. జూన్ త్రైమాసికం చివరి నాటికి ఉద్యోగుల సంఖ్య 6,13,069 ఉండగా సెప్టెంబరు చివరి నాటికి 5,93,314 ఉన్నట్లు అందులో ఉంది. అంటే నికరంగా తొలగించిన ఉద్యోగులు 19,755 అయితే .కంపెనీ మా త్రం ఆ సంఖ్యను తగ్గించి చూపుతోందని ఐటీ ఉద్యోగుల యూనియన్ నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ సెనేట్ (నైట్స్) ఆరోపించింది. అయితే గురువారం ఆర్థిక ఫలితాల సందర్భంగా కంపెనీ సీహెచ్ఆర్ఓ సుదీప్ కున్నుమల్ మాత్రం తాము తొలగించింది 6,000 మంది మాత్రమేనని చెప్పారు. అయితే బీఎసఈకి పంపిన సమాచారంలో మాత్రం కంపెనీ ప్రకటించిన సంఖ్యలో త్రైమాసికం చివరి నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్యను, ఉద్యోగుల వలసల సంఖ్యను మినహాయించారని నైట్స్ ఆరోపిస్తోంది. అయితే కంపెనీ వెబ్‌సైట్‌లో మాత్రం పైన పేర్కొన్న గణాంకాలున్నాయని తెలిపింది. టీసీఎస్ వంటి సంస్థ చూపిన గణాంకాల్లోని ఈ వ్యత్యాసం ఏదో పొరపాటు చర్యగా భావించలేమని... రెగ్యులేటర్లు, విధానకర్తలు, ప్రజలను తప్పుదారి పట్టించేందుకు చేసిన ఉద్దేశపూర్వక చర్య అని నైట్స్ వాదిస్తోంది.